
వరంగల్ వార్త
వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
మంగళవారం 3, జనవరి 2023 | 16 పేజీలు

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



2లో...



## రైతుబంధు పట్టా ఉంటేనే..

# సాయం

**వరంగల్ , ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రస్తుతం యాసంగి సీజన్ పంట పెట్టుబడి సాయం పొందేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త రైతులకు అవకాశం ఇచ్చింది. ఈ నెల 20 వరకు పట్టా పాస్ పుస్తకాలు పొందిన రైతులకు కూడా రైతుబంధు సాయం అందించేందుకు సడలింపులు ఇచ్చింది. ఏఈవోలను సంప్రదించాలి... గత సీజన్‌లో రైతు బంధు సాయం అందిన వారు గానీ, వివిధ కారణాలతో అందని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవద్దని ప్రభుత్వం సూచించింది. గతంలో వివరాలు ఇవ్వని రైతులు (దరఖాస్తు చేసుకోని వారు) ఏఈవోలను సంప్రదించాలని ప్రకటించింది.

2 లో..

డిసెంబర్ 20లోగా పాస్‌పుస్తకం పొందిన వారే అర్హులు
రైతుబంధు నమోదుకు జనవరి 7 వరకు గడువు
యాసంగికి రైతుల ఖాతాల్లో నిధులు జమ



## కన్నుల పండుగగా ముక్కోటి వేడుకలు

### కోటి పుణ్యాల సాటి ఒక ముక్కోటి ఏకాదశి

ఏటూర్‌నాగారం, జనవరి 02, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామివారి ఆలయంలో సోమవారం ముక్కోటి ఏకాదశి వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. ఉదయం 5. 25 నిమిషాలకు స్వామివారు ప్రత్యేక అలంకరణలో ఉత్తర ద్వారా దర్శనం ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు ఎల్లా ప్రగడ నాగేశ్వరరావు శర్మ వేద మంత్రోశ్చరణల నడుమ స్వామివారిని ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

2 లో..

## కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### డాటా ఎంట్రీ ఆపరేటర్లు అవగాహన పెంచుకోవాలి

### డిఎంఅండ్‌హెచ్ఓ డా. అల్లెం అప్పయ్య

2లో...



**ములుగు, జనవరి 2, ప్రభాతవార్త :** కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. అల్లెం అప్పయ్య అన్నారు.

## పిల్లలతో వెట్టిచాకిరి చేయించిన వారిపై చర్యలు తప్పవు

### జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్

**మహబూబాబాద్, జనవరి 02, ప్రభాతవార్త:** జిల్లాలో పిల్లలతో వెట్టిచాకిరి చేయించిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆపరేషన్ స్మైల్ 9 జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 18 సం॥ల లోపు తప్పిపోయిన, వదిలివేయబడి కార్మికులుగా బాలబాలికలు ఉన్నట్లయితే అలాంటివారి సమాచారం సేకరించి రక్షించి తల్లిదండ్రులకు అప్పగించాలని బలవంతంగా భిక్షాటన చేయించిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. సిసిఎస్ ఇన్స్‌పెక్టర్ మోహన్ ఆధ్వర్యంలో ప్రత్యేక టీంను నిర్వహించడం జరిగిందని, బాలబాలికలు తప్పిపోయి ఉన్నట్లయితే అలాంటివారి సమాచారం తెలపడం కోసం డయల్ 100, దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌కు సమాచారమందివ్వాలని కోరారు.

2వ పేజీలో...



# కన్నుల పండుగగా ముక్కోటి వేడుకలు

(మొదటి పేజీ తరువాయి..)

అనంతరం ముక్కోటి ఏకదాశి విశిష్టతను అర్చకులు భక్తులకు వివరిస్తూ కోటి పుణ్యాలకు సాటి ముక్కోటి ఏకాదశి అని సూర్యడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే దనుర్మాస శుద్ద ఏకాదశినే ముక్కోటి ఏకాదశిగా పిలుస్తారని వివరించారు. వైష్ణవ ఆలయాల్లో గల ఉత్తర ద్వారం ద్వారా ముక్కోటి ఏకాదశి రోజు భక్తులు ఆ భగవంతుడిని దర్శించుకుంటారని వివరించారు. అనంతరం దాతల సహకారంతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప స్వాముల భిక్షకు ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమంలో అర్చకులు సూర్య నారాయణ శర్మ, రాధా కృష్ణ శర్మ, మణి శర్మ మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ పోగుల లక్ష్మీనారాయణ, చిటమట రఘు, బీజేపీ మండల అధ్యక్షులు గండేపల్లి సత్యం, ఆలయ ఉపాధ్యక్షులు గాడిచర్ల సాంబయ్య, ప్రధాన కార్యదర్శి సదానందం, ఆలువాల శ్రీనివాస్, బాల్య



ప్రసాద్, మోడెం చందు, వినయ్ గౌడ్, నవీన్ బాలాజీ బ్రహ్మ, ఎగ్గడి వెంకటేశ్వర్లు, షతీష్, విజయ్, నాగ శివుడు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టా ఉంటేనే రైతుబంధు సాయం

(మొదటి పేజీ తరువాయి..)

**ఏటా పెరుగుతున్న లబ్దిదారులు....**

ప్రతి ఏటా కొత్త రైతుల నుండి ధరఖాస్తులు వస్తున్నప్పటికీ లబ్దిదారుల సంఖ్య కొంత మేర పెరుగుతుంది. వ్యవసాయ భూములు విక్రయించిన వారిని, మరణించిన వారిని తొలగించడం, విరాసత్ ద్వారా పట్టాలు మార్పిడి చేసుకున్న వారు సకాలంలో పథకంలోకి రాకపోవడతో ప్రయోజనం పొందే వారి సంఖ్యలో మార్పు వస్తుంది. కోర్టు వివాదాలు, వ్యవసాయేతర భూములుగా మారడం వంటివి కూడా ప్రభావం చూపుతున్నాయి. వేలాది ఎకరాల్లో పార్ట్ - బి కింద ఎలాంటి పట్టాలు లేకుండా ఉన్న భూములకు పంట పెట్టుబడి సాయం అందడం లేదు.

**రైతులందరికీ ప్రయోజనం...**

రైతుబంధు పథకం కింద రైతులందరికీ లబ్ది చేకూరాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. పట్టా పాస్‌పుస్తకాలు పొందిన వారందరికీ సాయం ఇవ్వాలని నిర్ణయించింది. గత సీజన్‌లో ఎలాంటి భూ పరిమితి విధించకుండా ఎకరానికి రూ. 5 వేల చొప్పున సాయం అందించినట్లే ఈ సారి అందరికీ నిధులందించాలని ప్రభుత్వం భావిస్తుంది. మొదటి రోజు ఎకరం వరకు భూమిని కలిగిన వారికి నిధులను విడుదల చేసి ఆరోహణ క్రమంలో భూవిస్తీర్ణాన్ని ఒక్కో ఎకరం పెంచుతూ నిధులను నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి..)

**- జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సోమవారం జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి ప్రజావాణి నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధప్రాంతాల నుంచి సమస్యలపై దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో వారికి తగు సూచనలు ఇవ్వాలని తెలిపారు. శాఖల వారీగా పెండింగ్ నివేదికలను పరిశీలించి వాటియొక్క వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని శాఖల వారీగా అధికారులతో మాట్లాడారు. సోమవారం రెవెన్యూశాఖకు సంబంధించి 44, డీపీవో2, డీఆర్‌డీవో 2, ఎస్సీ కార్పొరేషన్3, హౌసింగ్2, పోలీస్2, మున్సిపల్ 6, తదితర డిపార్ట్‌మెంట్లు దరఖాస్తులు కలిపి 65దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు. వాటి నివేదిక ఈరోజే తయారుచేసి వివరాలు



సమర్పించాలన్నారు. సోమవారం జరిగిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, రెవెన్యూ డివిజనల్ అధికారులు మధుమోహన్, కృష్ణవేణి, కలెక్టరేట్ పరిపాలన అధికారి మన్సూరి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో డాటా ఎంట్రీ ఆపరేటర్స్‌కు కంటి వెలుగు కార్యక్రమంపై అప్లికేషన్ పై శిక్షణ ఇవ్వడం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. అప్పయ్య మాట్లాడుతూ శిక్షణలో అన్ని విషయాలను తెలుసుకోవాలని, కంటి వెలుగు క్యాంపు సందర్భంగా పేషెంట్లకు సంబంధించిన వివరాలన్నీ చక్కగా యాప్ లో పొందు పరచాలని అన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే డిస్ట్రిక్ట్ డాటా మేనేజర్ ప్రవీణ్‌కు తెలియజేసి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం ప్రతి లబ్దిదారుడికి అందేలా చూసే బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఈ యొక్క శిక్షణలో డిస్ట్రిక్ట్ డాటా మేనేజర్ ప్రవీణ్ డాటా ఎంట్రీ ఆపరేటర్స్ కీ యాప్ ఎలా ఉపయోగించాలి, డాటా ఎంట్రీ ఎలా చేయాలి అనే దానిపై దృశ్య మాధ్యమం పద్ధతిలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.హెచ్.ఎం. సరిత, ఆప్తాల్‌మజిస్ట్ రాజన్న, హెచ్.ఈ భాస్కర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## పిల్లలతో వెట్టిచాకిరి చేయించిన వారిపై చర్యలు తప్పవు

(మొదటి పేజీ తరువాయి..)




ఈ సమావేశంలో డిఎస్పీ సదయ్య, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ డా॥ నాగవాణి, సభ్యులు డా॥ అశోక్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదివస్‌లో వినతుల స్వీకరణ

**భూపాలపల్లి, జనవరి 02, ప్రభాతవార్త**

ప్రజల పిర్యాదులను సత్వరమే విచారణ చేపట్టి న్యాయం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజాదివస్ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన పిర్యాదులను స్వీకరించిన ఎస్పీ సంబందిత అధికారులకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. శాంతిభద్రతలకు సంబందించిన సమస్యల పరిష్కారంకు పోలీస్ శాఖ కృషి చేస్తుందని ఈ సందర్భంగా వెల్లడించారు.

## మండలప్రజలకు నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**లింగాలఘణపురం, జనవరి2 ప్రభాతవార్త :**

లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామ బైపాస్ వద్ద నూతన సంవత్సరం సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు, జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి ఏర్పాటుచేయగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య హాజరై కేక్ కట్‌చేసి నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి, నియోజకవర్గ వర్క్సకమిటీ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు దూసరి గణపతి, దిశ కమిటీ సభ్యులు భాగ్యలక్ష్మి, మండలపార్టీ అధ్యక్షులు బస్వగాని శ్రీనివాస్, సర్పంచ్‌లు కత్తుల శ్రీపాల్, పరకాల రాజు, ఎంపీటీసీ గోలిరాజు, మాజీ మార్కెట్ వైస్‌చైర్మన్ నామాల బుచ్చయ్య,నెల్లుట్ల గ్రామశాఖ అధ్యక్షులు మోటె వీరస్వామి, సీనియర్‌నాయకులు బోయిని రాజు, కాటం కుమారస్వామి, పాక్స్ వైస్ చైర్మన్ గంగిడి రవీందర్‌రెడ్డి, పాక్స్ డైరెక్టర్ గుర్రం బాలరాజు, నర్సింగరామకృష్ణ, జెగ్గం ఆనంద్, గండి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ఉప్పల మధు, కన్నబోయిన రామచందరన, కుంటి నర్సయ్య, యువజన నాయకులు వట్టిపల్లి సంపత్, ఋషిగంపల ఆంజనేయులు, దండిగ మహేష్, యూత్ మండలపార్టీ అధ్యక్షుడు గట్టగళ్ల శ్రీహరి, రఘునాథపల్లి యూత్ అధ్యక్షుడు దుబ్బాక హరీష్, ఎడ్ల దుర్గాప్రసాద్, మాస్టర్‌రాజు, నారగోని శ్రీనివాస్, అంబాల సంపత్, రాజు పాల్గొన్నారు.

## టిఎన్‌జిఓస్ క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్

**ములుగు, జనవరి 2, ప్రభాతవార్త :**

ఉద్యోగులందరు నూతన సంవత్సరంలో నూతనోత్సాహంతో పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాను అభివృద్ధి దిశగా పయనిం పచేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో టిఎన్‌జిఓస్ యూని యన్ జిల్లా అధ్యక్షులు ఠాకూర్ జ్ఞానేశ్వర్ సింగ్, జిల్లా ప్రధానకార్యదర్శి పోలు రాజుల ఆధ్వర్య ంలో సోమవారం 2023 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హాజరైన సంఘ సభ్యులు జిల్లా కలెక్టర్‌కు నూతన సంవ త్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం ఉద్యో గులు సమిష్టిగా కష్టపడి ప్రభుత్వ పథకాలను, సంక్షేమాలను ప్రజల్లోకి తీసుకుపోయారని, ఈ సంవత్సరం కూడా అభివృద్ధి చేయాలని సూచి ంచారు. కాగా ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌ను శాలువా కపి ్, పూల గుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జిఓస్ అసోసియేట్ అధ్యక్షులు రాజేశ్వర్, కోశాధికారి లాల్ నాయక్, ఉపాధ్యక్షులు మహేందర్, కుమారస్వామి, అనంతరచరి, చైతన్య, సహకార్యదర్శులు గౌస్, శ్రీధర్, వినోద, ఈశ్వర్, శంకర్, విద్యాసాగర్, మహేందర్, పబ్లిసిటి సెక్రటరీ భాస్కర్, సుధాకర్, శమ పర్వీన్, మహిళల విభాగం చైతన్య, మేఘన, సరిత, వర్ష, జసింత, ప్రనూష, శ్రీవాణి, స్రవంతి, ఇందిర, మానస, భవిత, జిల్లా గోవిందరావుపేట యూనిట్ అధ్ యక్షులు పాషా, వాజేడు యూనిట్ అధ్యక్షులు ప్రణవ్ రాజ్, టిఎన్‌జిఓస్ జిల్లా బాధ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ నాయకుల అక్రమ అరెస్ట్

**నర్సంపేట, జనవరి 02, ప్రభాతవార్త**

నర్సంపేట కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయతీ నిధుల విషయములో ఆడుతున్న డ్రామాలకు వ్యతిరేకంగా టిపిసిసి పిలుపు మేరకు సోమవారం హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద సోమవారం ధర్నా నిర్వహిస్తున్న సందర్భంగా సోమవారం తెల్లవారు జామున నర్సంపేట కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్ట్ చేసి నర్సంపేట పోలీస్ స్టేషన్‌కి పోలీసులు తరలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాటాడుతూ గ్రామాల్లాలో సర్పంచులకు నిధులు రాక అప్పుల పాలై ఎంతో మంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని సర్పంచులకి అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని పెండింగ్‌లో ఉన్న బిల్లుల్ని వెంటనే మంజూరు చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో నర్సంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, కౌన్సిలర్ ములకల వినోద-సాంబయ్య, మహేశ్వరం సర్పంచ్ మాద్గుల కవిత-నిరంజన్ రెడ్డి, నాగుర్లపల్లి సర్పంచ్ కందికొండ రజిత- రాజహంస, దాసరపల్లి సర్పంచ్ పెండ్యాల శ్రీనివాస్, నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆడెపు రమాదేవి, కాంగ్రెస్ నాయకుడు పెద్దపెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో...**

పంచాయతీలకు నిధులు పంపిణి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వైఖరిని నిరసిస్తూ టిపిసిసి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇందిరా పార్క్ వద్ద ధర్నా నిర్వహిస్తామని రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెష్ పార్టీకి ఉన్న సర్పంచ్‌ల అందరికి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు పిలుపు ఇవ్వగా అందరు ధర్నాలో పాల్గొనకుండా ముందస్తు అరెస్టు చేసి నెక్కొండ పోలీసులు అరెస్టు అయిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, యువ. కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాంపల్లి శ్రావణ్ కుమార్, నెక్కొండ వార్డు సభ్యులు భానుప్రకాష్ పాల్గొన్నారు.



**చెన్నారావుపేటలో....**

మండలంలోని పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులను పోలీసులు సోమవారం ఉదయమే ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. గ్రామ పంచాయతీ నిధుల పంపిణి విషయంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ తెలంగాణ పిపిసి ఆధ్వర్యంలో ఇందిరా పార్కు వద్ద ధర్నాకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఇట్టి ధర్నాకు ఎవరిని వెళ్లకూడదనే ప్రభుత్వ ఆదేశాల మేరకు పోలీసులు చెన్నారావుపేట యూత్ కాంగ్రెస్‌ద గ్రామ పార్టీ అధ్యక్షుడు లక్క రాజు, బీసీ సెల్ గ్రామ అధ్యక్షుడు గుంజె రమేష్‌లతో పాటు మరికంత మందిని అదుపులోకి తీసుకొని బైండోవర్ చేశారు. ఈ ఘటనను వారు తీవ్రంగా ఖండించారు.

# గోవిందరాజుల స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పూజలు

**పోచమ్మమైదాన్, జనవరి 2, ప్రభాతవార్త**

ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి) ఉత్తర ద్వార దర్శనం సందర్భంగా సోమవారం వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలో స్వయంభుగా వెలసిన శ్రీ గోవిందరాజుల స్వామి వారు భక్తులకు ఉత్తర ద్వారమున దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి, వరయోగుల జగన్నాథం స్వామి, వేణుమాధవ్, కిరణ్ స్వాముల



ఆధ్వర్యంలో ఉదయం సుప్రభాత సేవలో మొదలై అనంతరం ఉత్తర ద్వారంన భక్తులకు కన్నుల విందుగా శ్రీ స్వామి వారి సేవపై దర్శనమిచ్చారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు, చింతాకుల అనిల్ కుమార్, రాష్ట్ర నాయకులు చింతాకుల సునీల్ కుమార్, ఆలయ కార్య నిర్వాహణాధికారి, అభివృద్ధి కమిటీ మెంబర్లు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల కోసం అరెస్టులకు కాంగ్రెస్ పార్టీ భయపడేది

**- డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ**

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**

హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ప్రభుత్వం నిరంకుశ వైఖరితో కొంత మంది పోలీసులు వాడుకుంటూ ఏ కారణం లేకుండా గత మూడు రోజులుగా దశల వారిగా అక్రమంగా అరెస్టు చేస్తూ ఇబ్బందుల పాలు చేస్తోందని నేడు తిరిగి మళ్లి ప్రెవెంటీవ్ అరెస్టు అయిన హనుమకొండ ఎస్సీ విభాగం అధ్యక్షులు, పార్లమెంట్ నాయకులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ, పోలీసు వ్యవస్థకు పని లేనట్టు పెండింగ్ కేసులే లేనట్లు, మొత్తం పోలీసు వ్యవస్థనే తప్పుడు ద్రోవలో నడిపిస్తున్న ప్రస్తుత రాష్ట్ర ప్రబుత్వం ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తూ పోరాటే వివక్షమైన కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ఎందుకు ఈ విధంగా ఇబ్బంది పెడుతోందని వాపోయారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఈ విధంగా అకారణంగా ఎన్నిసార్లు అరెస్టు చేసిన ప్రజాసమస్యలపై పోరాటానికి వెనుతిరిగభోమని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పోలీసు వ్యవస్థను సక్రమంగా నడుపగలరని ఈ విధ:గా అకారణ అరెస్టులతో పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేయొద్దని కోరారు. అరెస్టు అయిన వారిలో జిల్లా



మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సంపత్‌యాదవ్, డివిజన్ అధ్యఓఉలు బొంత సారంగం ఉన్నారు.

# సీఎం దిష్టిబొమ్మ దగ్ధం

**భూపాలపల్లిరూరల్, జనవరి 02, ప్రభాతవార్త**

టీపీసీసీ అద్యక్షుడు రేవంత్‌రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేయటాన్ని నిరసిస్తూ సీఎం కేసిఆర్ దిష్టిబొమ్మను భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద దగ్ధం చేశారు. రేవంత్‌రెడ్డిని గృహ నిర్భందం చేయటాన్ని నిరసిస్తూ పట్టణంలో నిరసన వ్యక్తం చేస్తూ సీఎం కేసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

# నేడు సావిత్రిభాయి పూలే జయంతి

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 2 ప్రభాతవార్త :**

నేడు(మంగళవారం) 192వ సావిత్రిభాయి పూలే జయంతిని విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఉదయం 9.30గంటలకు దూరవిద్య కేంద్ర ప్రాంగణంలో పూలే దంపతుల విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్నట్లు అదేవిధంగా ఉదయం 10గంటలకు విశ్వవిద్యాలయ ఆడిటోరియం ప్రాంగణంలో మహాత్మాజ్యోతి రావు పూలే సెంటర్ ఫర్ రిసెర్చ్ కార్యాలయ ప్రారంభం అనంతరంఈ కార్యక్రమానికి వీసీ ఆచార్య టి.రమేష్ అధ్యక్షత వహిస్తారని, అతిథులుగా ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, నన్నపునేని నరేందర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ గుండు సుధారాణి హాజరవుతారని, ఈ కార్యక్ర మానికి బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులుహాజరు కావాలన్నారు.

## నేరాలు-దారుణాలు

# న్యాయమూర్తులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన న్యాయవాదులు



**నర్సంపేట, జనవరి 02, ప్రభాతవార్త**

నర్సంపేటలో న్యాయవాదులు నూతన సంవత్సరంను పురష్కరించుకుని కోర్టులో గౌరవ న్యాయమూర్తులు సాయికూమర్(సబ్ కోర్ట్ న్యాయమూర్తి) మరియు శిరీష(జూనియర్ సివిల్ జడ్జ్) లను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్ యాదవ్, సీనియర్ న్యాయవాదులు అంబటి శ్రీనివాస్, తండా సారంగపాణి, పింగళి మాధవ రావు, షైక్ రహిముద్దీన్, కోడిదేల సంజయ్ కుమార్, దొంతి సాంబయ్య, నారగొని రమేష్, పుట్టపాక రవి, మోటూరి రవి, అంబటి రాజ్‌కుమార్, నాగుల రమేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ



**చెన్నారావుపట, జనవరి 2, ప్రభాతవార్త**

పిఆర్‌టియు టిఎస్ ఆధ్వర్యంలో రూపొందించిన 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ మేరకు స్థానిక ఎంఆర్‌సి కార్యాలయం వద్ద క్యాలెండర్ ఆవిష్కరణకు ఎంపిపి బాదావత్ విజేందర్, ఎంపిడివో కూచన ప్రకాష్‌లు ముఖ్య అతిథిగా పాల్గొని క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్‌రెడ్డి, మండల అధ్యఓఉడు పూజారి సురేందర్‌గౌడ్, సంఘ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకులు అసత్య ఆరోపణలను మానుకోవాలి

**నర్సంపేట, జనవరి02, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ నాయకులు అసత్య ఆరోపణలను మానుకోవాలని టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ అన్నారు. ఆదివారం నర్సంపేట పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ వారు ఏర్పాటు చేసుకున్న ప్లెక్సీలను అధికార పార్టీ వాళ్ల చింపారని చెప్పి ఆరోపణలు చేసిన విషయమై సోమవారం నర్సంపేట టీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నాగేల్లి వెంకట నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో టీఆర్ఎస్ పట్టణ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో ఇట్టి విషయాన్ని ఖండించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ వారు దొంగే దొంగ దొంగ అని అనడం ఎంతవరకు సమంజసం ప్లెక్సీ చింపిన ఎంత పెద్ద లీడర్ అయినా అట్టి దుండగులపై కఠిన చర్యలు తీసుకొని వెంటనే అరెస్ట్ చేయాలని చెప్పి సోషల్ మీడియాలో పత్రిక ప్రకటనలో హల్చల్ చేశారు కదా ఇదిగో సాక్ష్యాలు దమ్ముంటే మీ పార్టీ వాళ్లను అరెస్టు చేయించండి. ఇకనైనా ఇలాంటి అసత్య ప్రచారాలు మానుకొని ప్రజాభివృద్ధికి సహకరించి ప్రజల్లో తమ నైతికతను నిరూపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అనవసరంగా నిందారోపణ చేస్తే ప్రజాక్షేత్రంలో రానున్న రోజుల్లో ప్రజలు చెంపపెట్టు తీర్పును ఇస్తారు ఇది గుర్తుంచుకొని మసులుకుంటే అందరికీ మంచిది అని చెప్పి సవాలు చేశారు. టీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఈ కార్యక్రమంలో రాయరాకుల సారంగం, వేణుముద్దల శ్రీధర్ రెడ్డి, వేల్పుగొండ రాజు, రావుల సతీష్, పెండ్యాల యాదగిరి, బైరి తిరుపతి రెడ్డి, చుక్క అనిల్, మండల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పరకాల వార్త

## స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎబివిపి ధర్నా

రాయపర్తి, డిసెంబర్ ప్రభాతవార్త

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో వర్ధన్నపేట పట్టణంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎబివిపి నాయకులు మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎబివిపి వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ వచ్చి 8 సంవత్సరాలు అవుతున్నా ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంటికి ఒక ఉద్యోగం అని ప్రజలను మభ్యపెట్టి ప్రజల ఓట్లతో గెలిచిన కేసీఆర్ ఉద్యోగాలు అడుగుతే నిరుద్యోగులపై అక్రమ కేసులు పెట్టిస్తూ ప్రశ్నించిన వారిపట్ల అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ ఏమైనా చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఒక లక్ష నోటిఫికేషన్లు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్‌లో 2200 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు, రాయంబర్స్మెంట్ బకాయిలు పెండింగ్లో



ఉన్నాయి. విద్యార్థులు తమ ఇంటర్మీడియట్ లేదా డిగ్రీ చదువుకొనిపై చదువులకు కళాశాలలో చదువుకుందామని వెళితే తమ సర్టిఫికేట్లకు అని తమ కళాశాల యాజమాన్యం మీ ఫీజు రియంబర్స్మెంట్ పడలేదని విద్యార్థుల సర్టిఫికెట్ల విషయంలో తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారనిన ఎంటనే ప్రభుత్వం ఫీజు రాయంబర్స్మెంట్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నగర కార్యదర్శి వడ్డె శ్రీకాంత్, వరంగల్ విభాగ్ సోషల్ మీడియా కన్వీనర్ బెల్లం కార్తిక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పులి అక్షయ్, బెల్లం శశాంత్, మీస సందీప్, గొరుకొంటి ప్రశాంత్, ఎలుకపల్లి తరుణ్, ఏనుగుల రాజు, చిమ్మ రనదీర్, కామిండ్ల గణేష్, బండారి రాంచరణ్, బెల్లం మహేందర్, మణికర్ణిక, నవ్య, అర్చన కావ్య, దీప్తి, శివాని, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## రామాలయంలో ఎస్ఐ ప్రత్యేక పూజలు

రాయపర్తి, జనవరి 02, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని సీతారామచంద్రస్వామి దేవాలయంలో సోమవారం వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎస్ఐ బండారి రాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని భగవంతున్ని కోరుకున్నట్లు తెలిపారు.

## ఉపసర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన నాగయ్య

కాటారం, జనవరి 2, ప్రభాతవార్త



కాటారం మండలంలోని చిదినేపల్లి ఉపసర్పంచ్ బాల్నే తిరుపతి ఇటీవల ఆత్మహత్య చేసుకొని మరణించగా వారి ఇద్దరు పిల్లలు శ్రీనిక, శ్రీరితలు అనాథలయ్యారు. దీంతో సోమవారం కర్రు నాగయ్య పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఉపసర్పంచ్ ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అండగా ఉండి ఆదుకుంటామని అధైర్యపడొద్దని అన్నారు. అనంతరం ఇటీవలె కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అకాల మరణం పొందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈపరామర్శల్లో నాగయ్యతో పాటు మాజీ సర్పంచ్ ఊర వెంకటేశ్వర రావు, చీమల రాజు, బాధిత కుటుంబీకులు ఉన్నారు.

## టిఎల్ఎం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలి

**-మండల నోడల్ అధికారి మీసా రాజమల్లయ్య**

కాటారం, జనవరి 2, ప్రభాతవార్త



టీచర్ లెర్నింగ్ మెటీరియల్ (టిఎల్ఎం) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు గాను వివిధ కమిటీలను ఏర్పాటు చేసుకున్నారు. నేడు టీచర్ల లెర్నింగ్ ప్రదర్శనను కాటారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకు గాను కాటారం మండలకేంద్రంలోని జెడ్పీహెచెస్ పాఠశాలలో సోమవారం టిఎల్ఎం సంసిద్ధత సమావేశాన్ని నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, నాయకులు, పిల్లలు, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మండల నోడల్ అధికారి మీసా రాజమల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కాంప్లెక్స్ హెచ్ఎంలు కిషన్ నాయక్, బి.రజిత, రిసోర్స్ పర్సన్ ఎన్. సత్యం, సురేష్, రవీందర్, రఘునందన్, రాజు, మోహన్, తిరుపతి, వెంకటేశ్వర్లు, రమేష్, సురేష్, పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో తులతూగాలి

**-బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకుడు జక్కు రాకేష్**

**-మల్లన్న స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు**

కాటారం, జనవరి 2, ప్రభాతవార్త

జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో తులతూగాలని మల్లన్న స్వామిని వేడుకున్నట్లు బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు జక్కు రాకేష్ తెలిపారు. సోమవారం కాటారం మండలంలోని మద్రిపెల్లి గ్రామంలో శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయం వద్ద మల్లన్న దేవుని బోనాల జాతరలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి కృప అందరికీ ఎల్లవేళలా ఉండాలని మల్లన్న దేవున్ని కోరుకున్నట్లు రాకేష్ తెలిపారు. రాకేష్‌తో పాటుబిఆర్ఎస్ నాయకులు దబ్బెట రాజేష్, జక్కు శ్రవణ్, అయ్యప్ప దీక్షాపరులు పెండ్యాల రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో ఖాళీ పోస్టులకు ఇంటర్వ్యూ

పర్వతగిరి, జనవరి 02, ప్రభాతవార్త



తెలంగాణ మోడల్ స్కూల్ బాలికల వసతి గృహం పర్వతగిరి నందు ఖాళీగా ఉన్న కమ్ కేర్‌టేకర్, హెడ్‌కుక్, మరియు అసిస్టెంట్ కుక్ పోస్టులకు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థుల యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్స్, వృత్తి అనుభవాలను 3మెన్ కమిటీ (ఎంఈవో, ఎంపీడీవో, ఎంఆర్‌వో)లు పరిశీలించి ఇంటర్వ్యూలను సోమవారం నిర్వహించడం జరిగింది. హెడ్‌కుక్, మరియు అసిస్టెంట్ కుక్ అభ్యర్థుల వంట పరిశీలించడం జరిగింది.

## మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

పర్వతగిరి, జనవరి 2, ప్రభాతవార్త

మండలంలోని చింతనెక్కొండలో సోమవారం మున్నూరు కాపు సంఘం గ్రామ నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యుల అభిప్రాయం మేరకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కమిటీకి గౌరవ అధ్యక్షులుగా కోల రాములు, అధ్యక్షుడుగా కోల నారాయణ, ఉపాధ్యక్షుడుగా బోనాల సాంబయ్య, ప్రధాన కార్యదర్శిగా కోల కుమారస్వామి, కోశాధికారిగా పసునూటి రాజు, ముఖ్య సలహాదారులుగా కోల ఉప్పయ్య, కోట చంద్రయ్య, గై కుమారస్వామి, ఆడిట్ కమిటీ సభ్యులుగా బత్తిని దేవేందర్, కోట మల్లయ్య, బొల్లం రవిలు ఎన్నికయ్యారు. అనంతరం అధ్యక్షుడు మాట్లాడుతూ మున్నూరుకాపు సంఘం సభ్యుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యతతో కృషి చేస్తానని అన్నారు. సంఘం సభ్యుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యతతో కృషి చేస్తానని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుల ముందస్తు అరెస్ట్

రాయపర్తి, జనవరి 02, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా గ్రామ పంచాయతీలకు నిధులు రాక సర్పంచులు ఎదురుకొంటున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద చేపట్టే ధర్నా కార్యక్రమానికి వెళుతునారన్న సమాచారంతో కాంగ్రెస్ పార్టీ నాయకులను సోమవారం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ గ్రామాలకు అభివృద్ధి కోసం వచ్చినటువంటి బడ్జెట్‌ను సర్పంచ్ సంతకాలు లేకుండా డిజిటల్ సంతకాలతో వచ్చినటువంటి నిధులను దారి మళ్లించడం జరిగిందని అన్నారు. గ్రామాలకు అభివృద్ధి లేక కుంటు పడుతున్నయని, సర్పంచులు గ్రామాభివృద్ధి కోసం పెట్టినటువంటి పెట్టుబడి బిల్లులు రాక ఆత్మహత్యలు చేసుకుంటున్నారనీ కనీసం రాష్ట్ర ప్రభుత్వానికి కొంచమైనా కనికరం లేకుండా సర్పంచులకు రావలిసినటువంటి నిధులను దారిమళ్లించి కేసీఆర్ వాడుకోవడం హేయమైన చర్యగా భావిస్తున్నాం అని ఆయన అన్నారు. సర్పంచులకు ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రభుత్వానికి వచ్చే ఎలక్షన్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మచ్చ నిలయ, కోతి వీరయ్య, జిల్లా నాయకులు ఇల్లందుల భగవాన్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోతు శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు మచ్చ రమేష్, యూత్ అధ్యక్షులు ఎండీ మైముద్, గారె భిక్షపతి, పీరని ప్రవీణ్, కసరబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ నాయకులు ముందస్తు అరెస్ట్

పర్వతగిరి, జనవరి 02, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా సర్పంచ్ నిధుల సమస్యలపై టీ కాంగ్రెస్ పిలుపు మేరకు ధర్నా చౌక్ వద్ద జరిగే ధర్నాకు వెళ్లకుండా యూత్ కాంగ్రెస్ నాయకులను సోమవారం ముందస్తుగా అరెస్ట్ చేసి పర్వతగిరి పిఎస్‌కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు నిధులు రాక రాష్ట్రంలో అప్పుల ఊబిలో కూరుకుపోయి సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ప్రభుత్వం నిమ్మకు నిరెత్తినట్లు చూస్తూ, గ్రామాలకు వచ్చే 14 అండ్ 15 ఫైనాన్స్ నుంచి వచ్చే సొమ్మును సైతం ఫోర్జరీ డిపాజిట్ సైన్ ద్వారా దొంగలిస్తూ, వారికి మద్దతుగా కనీసం నిరసన తెలపడానికి వెళుతున్న టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిని మరియు యూత్ కాంగ్రెస్ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో పర్వతగిరి ఎంపీటీసీ బొట్ల మహేంద్ర యూత్‌కాంగ్రెస్‌జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గం అధ్యక్షులు కొమ్ము రమేష్, యూత్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొక్కల ప్రమోద్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉడుతల కృష్ణను హౌస్ అరెస్ట్ చేయడం

# ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీగా బిజెపి

-నగర అభివృద్ధికి బిజెపి కట్టుబడి ఉంది
-బిజెపి పథకాలకు బిఆర్ఎస్ రంగు
-కేంద్రం నిధులను దారి మళ్లిస్తున్న కేసిఆర్ ప్రభుత్వం
-బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీగా బిజెపి అవతరించిందని రోజు రోజుకు తెలంగాణలో బలపడుతోందని బిజెపిపై దేశ ప్రజలకు రోజు రోజుకు విశ్వాసం పెరుగుతోందని బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు. సోమవారం హనుమకొండ నాల్గవ డివిజన్ పరిధిలోని పెద్దమ్మగడ్డలో ఇంటింటికి బిజెపి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రధాని నరేంద్ర మోడి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మహానగరంలో చేసిన అభివృద్ధిపై కరపత్రం రూపొందించి అది ప్రజలకు ఇస్తు వారికి వివరించారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ వరంగల్ మహానగర అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలు ఇచ్చిన కేసిఆర్ ప్రభుత్వం మాత్రం కమీషన్ల కొరకు వాటిని దారిమళ్లిస్తూ బిజెపి ప్రభుత్వం ఇచ్చినటువంటి పథకాలను బిఆర్ఎస్ రంగు పూస్తూ ప్రజల్ని మోసం చేస్తుందని విమర్శించారు. రోజు కేంద్ర ప్రభుత్వం వరంగల్ మహానగర అభివృద్ధి కొరకు కట్టుబడి ఉందని ఇక్కడ ఏ ఒక్క ఎంపి కానీ ఎమ్మెల్యే గాని గెలకపో యినా బిజెపి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం కోట్ల రూపాయ లను నగరాభివృద్ధికి వెచ్చించింది. ఇక్కడి పాలకులకు ప్రజలకు దోచుకొని దోచుకోవడం తప్ప నగర అభివృద్ధిపై ఇసుమంత కూడా సోయి లేదని కేంద్ర ప్రభుత్వం కోట్ల రూపాయలను నగరాభివృద్ధికి వెచ్చించిందని ఇక్కడి పాలకులకు ప్రజలకు దోచుకొని దాచుకోవడం తప్ప నగర అభివృద్ధిపై ఇసుమంత కూడా పోయి లేదని కేంద్ర ప్రభుత్వం అవాస్ యోజన పథకం ద్వారా వచ్చిన సొమ్ముతో పేద ప్రజల కొరకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించి కాసుల కొరకు కట్టుబడి ఉందని ఇక్కడ ఏ ఒక్క ఎంపీ కాని ఎమ్మెల్యే గాని గెలవక పోయినా బిజెపి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం కోట్ల రూపాయలను నగరాభివృద్ధికి వెచ్చించింది. ఇక్కడి పాలకులకు ప్రజలను దోచుకొని దాచుకోవడం తప్ప నగర అభి వృద్ధిపై ఇసుమంత కూడా సోయి లేదని కేంద్ర ప్రభుత్వం అవాస్ యోజన పథకం ద్వారా వచ్చిన సొమ్ముతో పేద ప్రజల కొరకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించి కాసుల కొరకు వాటిని అమ్ము కోవడం దురదృష్టకరమని ఆరోపిం చారు. దేశంలో, రాష్ట్రంలో భారతీ య జనతా పార్టీ పట్ల రోజుకు ప్రజలు అభిమానం, విశ్వాసం పెరుగుతుందని రానున్న రోజుల్లో కాకతీయ సామ్రాజ్యంలో కచ్చితంగా కమలం జెండా ఎగురవేస్తామని రావు పద్మ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్య క్షులు మాజీ మంత్రి డా. విజయ రామరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి దేశిని సదానందంగౌడ్, డివిజన్ అధ్యక్షులు గొర్రె ఓంప్ర కాష్, జిల్లా యువ మోర్చా అధ్య క్షులు తీగల భరత్ గౌడ్, ట్రేడర్స్ సెల్ జిల్లా కన్వీనర్ పిట్టల భరత్, ఐటి అండ్ సోషల్ మీడియా సెల్ జిల్లా కన్వీ నర్ మదుసుధన్‌రావు పాల్గొన్నారు.




## వీసీని కలిసిన ఉద్యోగ సంఘాల నేతలు



ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 2 ప్రభాతవార్త :
కేయూ వీసీ ప్రొ. టి. రమేష్‌ను ఆలిండియా యూనివర్శిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు డాక్టర్ పుల్ల శ్రీనివాస్ నేతృత్వంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కేయూ వీసీ లాడ్జిలో వీసీ రమేష్‌కు పుష్పగుచ్ఛం అందించి శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. 2023లో కేయూ మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. అలాగే విద్యార్థులు పరిశోధకులతోపాటు అధ్యాపక ఉద్యోగ వర్గాలు అందరికి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో కేయూ టెక్నికల్ అసోసియేషన్ బాధ్యులు డక్టార్ పుల్లశ్రీనివాస్, వి. నందయ్య, రాము, వి. బాబు, వేల్పుగొండ రవికుమార్, డాక్టర్ సంగాల ఎఫ్రామ్‌రాజ్ డాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## పాశం శ్రీనివాస్‌కు తెలుగులో డాక్టరేట్



ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 2 ప్రభాతవార్త :
కేయూ సోషియాలజి తెలుగు విభాగ పరిశోధన విద్యార్థి పాశం శ్రీనివాస్‌కు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి. మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ శ్రీనివాస్ తన పరిశోధనను డాక్టరన యల్లంభట్ల నాగయ్య పర్యవేక్షణలో "వి. ఆర్. విద్యార్థి కవిత్వం -విశ్లేషణ" అనే అంశంపై యూనివర్శిటీకి సమర్పించిన సిద్ధాంత గ్రంథానికి డిగ్రీప్రధాన చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి. మల్లారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీనివాస్ నిరుపేద కుటుంబంలో జన్మించి ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యను అభ్యసించారు. ఈసందర్భంగా ఆయనను విభాగ అధ్యపకులు, పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు విద్యార్థులు అభినందించారు.

## సోషియాలజి విభాగ పరిశోధకురాలు బి.రజితకు డాక్టరేట్



ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 2 ప్రభాతవార్త :
కేయూ సోషియాలజి విభాగ పరిశోధకురాలు బి. రజితకు విశ్వ విద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి. మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ బి. రజిత "మిషన్ కాకతీయ అండ్ రూరల్ డెవలం మెంట్: ఎ సోశాలజికల్ స్టడీ ఇన్ వరంగల్ డిస్ట్రిక్ట్ ఆఫ్ తెలంగాణ స్టేట్" అనే అంశంపై విభాగ ఆచార్యులు వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ పర్యవేక్షణలో పూర్తిచేశారు. పాపయ్యపల్లి గ్రామం, వెంకటాపూర్ మండలం ములుగు జిల్లాకు చెందిన డాక్టర్ బానోత్ రజితను పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు విద్యార్థులు అభినందించారు.

## సోషియాలజి విభాగ పరిశోధకుడు శ్రీనివాస్‌కు డాక్టరేట్



ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 2 ప్రభాతవార్త :
కేయూ సోషియాలజి విభాగ పరిశోధకుడు గట్టు శ్రీనివాస్‌కు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి. మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ గట్టు శ్రీనివాస్ "స్టేటస్ ఆఫ్ ట్రైబల్ విమెన్ ఎడ్యుకేషన్ ఇన్ తెలంగాణ స్టేట్: ఎఎ సోశాలజికల్ స్టడీ" అనే అంశంపై విభాగ ఆచార్యులు వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ పర్యవేక్షణలో పూర్తిచేశారు. పెగడపల్లి గ్రామం, శ్రీరాంపూర్ మండలం, పెద్దపల్లి జిల్లాకు చెందిన డాక్టర్ గట్టు శ్రీనివాస్‌ను పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు విద్యార్థులు అభినందించారు.

## ఏబీ బర్ధన్ ఆశయ సాధన కోసం ప్రజలను చైతన్యపరాచాలి



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
అంతరాలేని సమాజ స్థాపన కోసం జీవితాంతం కృషి చేసిన క్రమశిక్షణ గల మహా మేధావి ఏబీ బర్ధన్ అని ఆయన ఆశయ సాధన కోసం ప్రజలను చైతన్యం చేయాలని సిపిఐ మాజీ ఎమ్మెల్యే పోతరాజు సారయ్య అన్నారు. సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి ఎబి బర్ధన్ 6వ వర్ధంతి కార్యక్రమాన్ని హనుమకొండ సిపిఐ జిల్లా కార్యాలయం బాలసముద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బర్ధన్ చిత్రపటానికి సిపిఐ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళ్లర్పించారు. జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో ముఖ్య అతిథిగా పోతరాజు సారయ్య పాల్గొని మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి దేశ రాజకీయాలను అవగాహన ఎంచుకొని సమాజంలో జరుగుతున్న అవినీతి బానిసత్వం, వెట్టిచాకిరిపై పోరాడారని అన్నారు. దోపిడి రహిత సమాజం కావాలని విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం తీసుకొని తాను చనిపోయే వరకు అంకితభావంతోనే దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఏఐటియుసి జాతీయ ప్రధాన కార్యదర్శిగా అనేక పదవులను సమర్ధవంతంగా నడిపిన మహోన్నతమైన వ్యక్తి బర్ధన్ అన్నారు.

# వరంగల్ నగర అభివృద్ధికి సహకరించాలి



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
చారిత్రిక నేపథ్యం కలిగి కాకతీయ సామ్రాజ్యానికి రాజధానిగా వెలసిల్లిన వరంగల్ మహా నగరం ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చెందటానికి సహకరించాలని భారత ప్రధానమంత్రికి ప్రజావేధిక లేఖలో విజ్ఞప్తి చేసింది. హరిత కాకతీయలో జరిగిన వేలేకరుల సమావేశంలో పాల్గొన్న ప్రజావేధిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ శేషు మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో కర్ణాకట తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్ట్రాలలో ఆయా రాష్ట్రాల రాజధానాలతో పాటు అనుబంధంగా అనేక నగరాలు అద్భుంగా అభివృద్ధి చెందాయి కానీ తెలంగాణ రాష్ట్రంలో ఒక్క హైదరాబాద్ నగరం మాత్రమే అభివృద్ధి చెందిందికానీ దానికి అనుబంధంగా రాష్ట్రంలో ఏ నగరము అభివృద్ధి చెందలేదని చారిత్రిక నేపథ్యము కలిగిన హైదరాబాద్ తర్వాత పెద్ద నగరమైన వరంగల్ అభివృద్ధి చెందటానికి అన్ని అవకాశాలు ఉన్న వరంగల్ నగరము ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందలేకపోయిందనేని వాస్తవం. వరంగల్ మహా నగరంలోని కాజిపేటకు రైల్వే డివిజన్ ప్రకటన ద్వారా మామునూరులో ఎయిర్‌పోర్టు పునరుద్ధరణ ద్వారా నగరంలో నియో మెట్రో రైల్ నిర్మాణం ద్వారా భద్రకాళి శక్తిపీఠం కారిడార్ నిర్మాణం ద్వారా పర్యాటక ప్రాజెక్టుల ద్వారా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేయడానికి మీ సహకారాన్ని ప్రజావేధిక కోరుతుందని మీ ప్రభుత్వ హయంలోనే వరంగల్ స్మార్ట్ సిటీ జాబితాలోకి ఎంపిక అయిన హృదయ్ అమృత్ పథకాలకి ఎంపిక చేసిన వరంగల్ ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందటం లేదు కాబట్టి వరంగల్ నగర అభివృద్ధికి ప్రత్యేకమైన కార్యచరణ మీ ద్వారా రూపొందించాలని ప్రజావేదిక మీకు విజ్ఞప్తి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దారబోయిన సతీష్, చిన్నాల యశ్వంత్‌యాదవ్, శింగారపు వినయ్‌చారి, డేనియల్, ధనేశ్వర్‌రావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# ముగ్ధుంపురం పాఠశాలలో మరుగుదొడ్ల అధ్వాన్నం

**- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు**

నర్సంపేట, జనవరి 2, ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు సౌకర్యాలను కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రయత్నిస్తున్నప్పటికి ఆయా పాఠశాలల్లో మరుగుదొడ్లు మూత్రశాలలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే కొన్ని పాఠశాలలో మాత్రం మరుగుదొడ్లు, మూత్రశాలలు ఉన్నప్పటికి వాటి శుభ్రతను ఎవరు పట్టించుకోక పోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని ముగ్ధుంపురం ప్రభుత్వ పాఠ శాలలో ఆరు తరగ తులలో 150 మంది విద్యార్థులు విద్యనభ్యాసిస్తున్నారు. వీరికి పాఠశాలలో మూత్రశాలలు, మరుగుదొడ్లు ఉన్నప్పటికి వాటిని శుభ్రం చేసే వారు లేకపోవడంతో అస్తవ్యస్థంగా తయారై విద్యార్థులు ఉపయోగించుకోలేని పరిస్థితి నెలకొంది. గ్రామ పంచాయతీ సిబ్బంది, విద్యాకమిటీ, ఉపాధ్యాయులు వీరిలో ఎవరు తమకు పట్టనట్లు వ్యవహరిస్తుండటంతో ముఖ్యంగా ఆడపిల్లలు మలమూత్ర విసర్జనకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామస్తులు పిల్లల అసౌకర్యాన్ని గుర్తించి పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని అడుగగా పాఠశాలలో నీటి సౌకర్యం లేదని, పనిమనిషి విధులకు రాకపోవడం వల్ల మరుగుదొడ్ల నిర్వాణం లేక కంపు కొడుతున్నాయన్నారు. సమాధానం చెప్పి దాట వేశారని ఆరోపించారు. పాఠశాలకు వచ్చిన అనంతరం ఎవరైనా విద్యార్థులకు మల మూత్ర విసర్జన పరిస్థితి ఉండటంతో వారి ఇళ్లలోకి పోయి వస్తున్నారు. మండలంలోని పలు పాంశాలల్లో ఇదే పరిస్థితి ఉందని పలువురు పేర్కొంటున్నారు. గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సౌకర్యం కల్పించాలని గ్రామానికి చెందిన మండ కార్తిక్ అనే విద్యార్థి తండ్రి ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఉపాధ్యాయులు వాడే మరుగుదొడ్డిని మాత్రం పరిశుభ్రంగా ఉంచుకొని వాడిన అనంతరం దానికి తాలం వేస్తున్నారని విద్యార్థులను మాత్రం పట్టించుకోక పోవడం సరికాదని అన్నారు.

# తిరుపతి నూతన బస్ సర్వీస్ ప్రారంభం




నర్సంపేట, జనవరి 02, ప్రభాతవార్త

నర్సంపేట టూ తిరుపతి నూతన బస్ సర్వీస్‌ను కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ ప్రారంభించారు. సోమవారం శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట టూ తిరుపతి ప్రజా సౌకర్యం కోసం ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకవెళ్లడంతో తక్షణమే ఆర్టీసీ అధికారుల స్పందించి నూతన బస్ సర్వీస్‌ను మంజూరు చేయడం జరిగినది. ఇట్టి బస్సు సర్వీసును నర్సంపేట ఆర్టీసీ డిపో నుండి మధ్యాహ్నం 2 గంటలకు డీఎంతో కలిసి స్థానిక కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక కౌన్సిలర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రజల సౌకర్యార్థం ప్రజా రవాణా కోసం నర్సంపేట నుండి వివిధ తీర్థయాత్రలకు నూతన బస్సు సర్వీసులను మంజూరు చేయించడం శుభపరిణామం అని అన్నారు. ముందు చూపుతో నర్సంపేట నియోజకవర్గం ప్రజల కోసం నూతన బస్సు సర్వీసులను మంజూరు ఇప్పించినందుకు కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపో అధికారులు సిబ్బంది పాల్గొనడం జరిగింది. ప్రతి రోజు మధ్యాహ్నం 2 గంటలకు నర్సంపేటలో బయలుదేరి తెల్లావారి ఉదయం 8 గంటలకు చేరుకొని తిరుపతిలో మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరి నర్సంపేటకు మరుసటి రోజు ఉదయం 8 గంటలకు చేరుకుంటుంది. టికెట్ ధర 1280 రూపాయలుగా నిర్ణయించడం జరిగింది. ఈ బస్సులో ప్రయాణించే వారికి తిరుపతి దర్శనం టికెట్ ఇప్పించబడును అని అధికారులు తెలియజేశారు.

# తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నూతన కమిటి

చెన్నారావుపేట, జనవరి 2, ప్రభాతవార్త





తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నూతన మండల కమిటిని సోమవారం ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. ఈ మేరకు మండలంలోని లింగాపురం ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో జిల్లా పూర్వ అధ్యక్షులు, ఎన్నికల అధికారి బాలాజీ రావు సమక్షంలో ఏర్పాటు చేశారు. మండల కమిటీ అధ్యక్షులుగా గొడుగు శ్రీనివాస్(ఉప్పరపల్లి), ప్రధాన కార్యదర్శిగా తంగళ్లపల్లి రమణయ్య (లింగాపురం), కోశాధికారి గా కానుగుల ఎల్లయ్య(అక్కల్‌చెడ), ఉపాధ్యక్షులు గా సరస్వతి కస్తూర్బా గురుకులంలు ఎన్నిక కావడం జరిగిందన్నారు. అలాగే గౌరవ అధ్యక్షులుగా పర్వత రమణారావు మహిళా విభాగం కన్వీనర్‌గా మారంశెట్టి జయశ్రీ, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఆమంచ రవికుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా పిన్నింటి బాలాజీ రావులు ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు ఎన్నికైనట్లు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా బాలాజీ రావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు జనవరి నెలలో షెడ్యూల్ విడుదల చేయాలన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని పండిట్ పీఈటి, పిఎస్ హెచ్‌ఎంలను అప్‌గ్రేడ్ చేయాలన్నారు. వీటితో పాటే పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను విడుదల చేసి కార్పొరేట్ ఆసుపత్రిలో హెల్త్ కార్డుల ద్వారా వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు.

# పోలీసు అధికారులను కలిసిన కాంగ్రెస్ నాయకులు

చెన్నారావుపేట, జనవరి 2, ప్రభాతవార్త



మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం పోలీసు అధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. 2023 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో ముందుగా నర్సంపేటకు వెళ్లి ఏసిపి సంపతరావును కలిసి బొకేను అందించారు. అలాగే చెన్నారావు పేట పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని అక్కడే ఉన్నటువంటి నెక్కొండ సీఐ హతీరామ్‌తో పాటు స్థానిక ఎస్‌ఐ మహేందర్‌ను కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మొగిళి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మండల ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేష్‌యాదవ్; మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి. అమీరోద్దీన్, లింగాపురం గ్రామ సర్పంచ్ తొప్పెట రమేష్, యూత్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్, అఖిల్ పాల్గొన్నారు.

## విద్యార్థుల మధ్యాహ్న భోజనం మెస్ ఛార్జింగ్ పెంచాలి

నర్సంపేట, జనవరి 02, ప్రభాతవార్త



విద్యార్థుల మధ్యాహ్న భోజనం మెస్ ఛార్జింగ్ పెంచాలని ఎబివిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల మధ్యాహ్న భోజనం మెస్ ఛార్జింగ్ పెంచాలని ఎబివిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్ ద్వారా తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ అధికారి సబితా ఇంద్రసేనారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎబివిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారికి మధ్యాహ్న భోజనం అందిస్తుంది. పెరిగిన రేట్లకు అనుగుణంగా విద్యార్థులకు మెస్ చార్జిలు పెంచకపోవడంతో విద్యార్థులు రుచికరమైన భోజనం లేక విద్యార్థులు పస్తులు ఉండే పరిస్థితి నెలకొంది. విద్యార్థులు కోటి ఆశలతో ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం అందిస్తు విద్యార్థులకు మెరుగైన విద్య అవకాశాలు కల్పిస్తున్నారని ప్రభుత్వ పాఠశాలలను ఆశ్రయిస్తే ఇక్కడ మాత్రం విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు మరియు మంచినీటి సౌకర్యం మరియు ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులు విద్య అందని ద్రాక్ష పండులాగా ఉందని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచి వారిని ఆదుకోవాలని అదేవిధంగా గత రెండు నెలల నుండి విద్యార్థులకు భోజనం అందిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు విడుదల చేసి వారిని ఆదుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పవన్, రాకేష్, ప్రశాంత్, శ్రీకాంత్, వినయ్ పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

దుగ్గొండి, జనవరి 2, ప్రభాతవార్త



మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన తోటకూరి లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. సోమవారం మృతురాలి కుటుంబాన్ని భర్త ఐలయ్య, కుమారులను నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించి ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. రూపాయలు 20వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వరావు, సర్పంచ్ మెరుగు విద్యాసాగర్, ఉపసర్పంచ్ యాకాంబ్రం, నాయకులు దొనపాటి జనార్దన్‌రెడ్డి, తోటకూరి రాజు, బీరం ప్రభాకర్‌రెడ్డి, తోటకూరి శ్రీనివాస్, మాలగాని రామారావు, సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే రేవంత్‌రెడ్డి అరెస్టు

చెన్నారావుపేట, జనవరి 2, ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఓటమి భయంతోనే ముందస్తు అరెస్టులు చేస్తుందని లింగాపురం గ్రామ సర్పంచ్ తొప్పెట రమేష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్‌లను ఇబ్బంది పెడుతున్న నేపథ్యంలో వారికి మద్దతుగా హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద చేపట్టిన ధర్నాను దగ్గం చేయాలనే లక్ష్యంతో తెలంగాణ పోలీసులు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని ముందస్తుగానే మౌజ్ అరెస్టు చేశారన్నారు. ఈ ఘటనను సర్పంచ్‌గా ఉండి తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. ప్రతి నెల గ్రామ పంచాయతీలకు రావాల్సిన నిదులను రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టిస్తుందన్నారు. గ్రామాల అభివృద్దే లక్ష్యమని చెబుతున్న ప్రభుత్వం ఇలా నిధులను కాజేయడం సిగ్గు చేటన్నారు. దీంతో అప్పుల బాధతో ఎంతో మంది సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి స్పందించి గ్రామ పంచాయతీ నిధులను సకాలంలో జమ చేయించాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు తప్పవన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా

### ఎమ్మెల్యే పోదెం వీరయ్య

**ఘన స్వాగతం పలికిన అభిమానులు**

**జన్మదిన వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే**

**భారీగా తరలివచ్చిన కార్యకర్తలు**

*వెంకటాపురం(నూగూరు),జనవరి02,ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని స్దానిక కాఫేడ్ మైదానంలో ఎమ్మెల్యే పోదెం వీరయ్య జన్మదినం పురస్కరించుకోని మండల కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో ఏర్పాట్లు చేశారు.ముందుగా మండలకేంద్రానికి ఎమ్మెల్యే చెరుకోగానే శివాలయం వద్ద నుండి అభిమానులు అయనకు ఘనస్వాగతం పలికారు అనంతరం అక్కడి నుండి ర్యాలీగా వస్తు స్దానిక అంబేద్కర్ సెంటర్లో గజమాలతో సత్కరించారు అక్కడినుండి అయన నేరుగా సభప్రాంగణానికి చేరుకున్నారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్ హాజరైయ్యారు.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు సామాన్యులకు చేసింది ఎమి లేదని ధరల భారం ప్రజలపై మోపుతున్నారు అని ఇచ్చిన హామీలు నెవెర్చడంలో విఫలం అయ్యాయి అని కాంగ్రెస్ ప్రభుత్వంలో మంచి జరిగింది అని గుర్తు చేశారు.అనంతరం ఎమ్మెల్యే పోదెం వీరయ్య మాట్లాడుతూ నాజన్మదినం పురస్కరించుకోని ఇంతగా భారీ ఏర్పాట్లు చేయడంతోపాటు ఇంత మంది కార్యకర్తలు హాజరై తనకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చినందుకు అయన కృతజ్ఞతలు తెలిపారు.ప్రతి కార్యకర్తకు అండగా ఉండడంతోపాటు అందుబాటులో ఉంటాను అన్నారు పార్టీమారుతున్నట్లు వచ్చిన అరోపణలు అయన కోట్టిపారేశారు కాంగ్రెస్‌పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు ఈకార్యక్రమానికి భద్రాచలం, దుమ్మగూడెం, చర్ల,వెంకటాపురం,వాజేడు,మలుగు మండాలాల నుంచి అభిమానులు పెద్దఏత్తున పాల్గోన్నారు.

**అలరించిన ర్యాలీ కార్యక్రమం:**

ఎమ్మెల్యేకి స్వాగతం పలికేందుకు చేసిన ఏర్పాట్లు అలరించాయి ముందుగా పెద్దఏత్తున బాణసంచా కాల్చగా బంతిపూల వర్షంతోపాటు బ్లోయర్‌తో రంగుకాగితాల వర్షంలా కురింపిచడం చూపురలను అకట్టుకుంది గజమాల వేయడానికి క్రేన్‌లసాయంతో చేసిన ఏర్పాట్లు రోడ్‌షోలో కోత్తదనం కనిపించేలా చేసింది ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిడెం మోహన్ రావు,సయ్యద్ హుస్సేన్,చిడెం శివ,మన ్యం సునీల్,సితాదేవి,గార్లపాటి రవి,నల్లాపు దుర్గాప్రసాద్,ధనలక్ష్మి, తదితరులు పాల్గోన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను త్వరతిగతిన పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ వై.వి గణేష్

*ములుగు, జనవరి 2, ప్రభాతవార్త :*

ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులకు తగిన ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ వై. వి గణేష్ అన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో మొత్తం 27 దరఖాస్తులు రాగా అందులో 12 ధరణి భూ సమస్యలు, 15 వృద్ధప్య పెన్షన్‌లు, స్వయం ఉపాధి వంటి సమస్యల దరఖాస్తు వచ్చాయని అన్నారు. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను స్వీకరించి ఎండార్స్ చేసి సిఫారసు చేశారు. అలాగే పెండింగ్ లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ప్రసూన రాణి, సిపిఓ ప్రకాశ్, జిల్లా వైద్యాధికారి డా. అప్పయ్య, ఎస్సీ కార్పోరేషన్ ఈడి తుల రవి, డిఏఓ గౌస్ హైదర్, డిఎస్ఓ అరవింద్ కుమార్ రెడ్డి, జిల్లా మేనేజర్ శ్రీ రాములు, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మణ్, ఎస్సీ వెల్ఫేర్ అధికారి భాగ్యలక్ష్మీ, జిల్లా సంక్షేమ అధికారి ఈ. ప్రేమలత, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## వెంకటాపూర్ పీహెచ్‌సికి రెగ్యులర్ డాక్టర్లు

### విధుల్లో చేరిన డా. శ్రీకాంత్, డా. రిషిత

*వెంకటాపూర్, జనవరి 2, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఇద్దరు రెగ్యులర్ డాక్టర్లు వచ్చారు. ఈ మేరకు సోమవారం ఇద్దరు వైద్యులు డా. శ్రీకాంత్, డా. రిషితలు విధుల్లో చేరారు. ఈ సందర్భంగా విధుల్లో చేరిన వైద్యులను ఆసుపత్రి సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించకుండా ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల కోసం ఎంతో చేస్తుందని, ప్రజలు ఆసుపత్రికి వచ్చి తమ ఆరోగ్యం కాపాడుకోవాలని తెలిపారు. ఐహెచ్ఐపి, కేసిఆర్ కిట్, ఎంసిడి, ఏఎంసీ రిజిస్ట్రేషన్, ఐఎఫ్ఏ వంటి వాటిని సంబంధిత ఏఎన్ఎంలు, ఆశాలతో నిత్యం చేపిస్తూ వారికి తగిన సూచనలు చేస్తామని అన్నారు. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన న్యూట్రిషన్ కిట్ల పంపిణీ అందరూ గర్భిణీలకు అందే విధంగా కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా గర్భిణీల పట్ల నిరంతరం పనిచేస్తూ సుఖ ప్రసవాలపై అవగాహన కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా వారి వెంట సిహెచ్ఓ సదానందం, స్టాఫ్ నర్స్ సంధ్య, జ్యోతి, ఫార్మసిస్టు రాజమణి తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రేస్ నాయకుల అరెస్టు అప్రజస్వామికం

*ములుగు ఎమ్మెల్యే డా. సీతక్క*

ములుగు, జనవరి 2, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలోని సర్పంచుల సమస్యలపై ధర్నా చౌక్ వద్ద సోమవారం టీపీసీసీ ప్రసిడెంట్ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తలపెట్టిన ఆందోళన కార్యక్రం సందర్భంగా హాజరైన రేవంత్ రెడ్డి, ములుగు నియోజకవర్గ కాంగ్రేస్ నాయకులను ముందస్తు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని కాంగ్రేస్ పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి, ములుగు ఎమె ్మల్యే డా. సీతక్క అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని సర్పంచుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని, స్థాణిక సంస్థలు, గ్రామపంచాయతీలపై రాష్ట్రం చిన్నచూపు చూస్తుందని అన్నారు. సర్పంచులు అప్పుల పాలై తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొని తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. చేసిన అభివృద్ధి పనులకు బిల్లుల రాకపోవడంతో పాటు మళ్లీ పనులు చేయాలని ఒత్తిడి చేయడంతో నానా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ట్రాక్టర్ల ఈఎంఐలు కట్టలేని పరిస్థితి నెలకొందని, పంచాయతీ సిబ్బంది జీతాలు కూడ ఇవ్వలేకపోతున్నారని ఆమె పేర్కొన్నారు. గత 7 నెలలుగా పెండింగ్‌లో ఉన్న నిధులను వెంటనే విడుదల చేయాలని, లేని ఎడల పెద్ద ఎత్తున ఆందోళన కార్య క్రమాలు చేపడతామని ఆమె హెచ్చరించారు.






## కాంగ్రేస్ నాయకుల ముందస్తు అరెస్టు

**సర్పంచుల నిధులను విడుదల చేయాలి**

**కిసాన్ కాంగ్రేస్ జిల్లా నాయకులు రాజేందర్ గౌడ్**

**యూత్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు బానోతు రవిచందర్**

*ములుగు, జనవరి 2, ప్రభాతవార్త :*

సర్పంచుల నిధులను వెంటనే విడుదల చేయాలని కిసాన్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు బానోతు రవిచందర్ లు అన్నారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని ధర్నా చౌక్ వద్ద సర్పంచుల సమస్యలపై తలపెట్టిన ధర్నా



కార్యక్రమానికి తరలి పోతున్న ములుగు నియోజకవర్గ కాంగ్రేస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీసు స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సర్పంచుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని, తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ట్రాక్టర్ల కిస్తీలు వెళ్లడం లేదని, ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని తెలిపారు. గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులకు బిల్లుల రాకపోవడంతో ఏం చేయాలో తెలియడం లేదని వివరించారు. గత 7 నెలలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరెస్టయిన వారిలో మండల అధ్యక్షులు ఎండీ.చాంద్ పాషా, వర్కింగ్ కమిటీ ప్రసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, నాయకులు దేవ్ సింగ్, తిరుపతి , రేవంత్ యాదవ్, ఎంపీటీసీ మావురపు తిరుపతి రెడ్డి, సర్పంచ్ రత్నం భద్రయ్య ఉన్నారు.

## ఎజెన్సీలో విద్యాభివృద్ధికి కృషిచేస్తున్న ఎస్టీయు

### క్యాలెండర్ ఆవిష్కరణలో సిఐ మందల రాజు

**ఏటూరునాగారం, జనవరి 2, ప్రభాతవార్త :** ఏజెన్సీ ప్రాంతంలో విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని సిఐ మందల రాజు అన్నారు. ఏటూరునాగారం మండల కేంద్రంలో ఎస్టీయు క్యాలెండర్, డైరీని మండల అధ్యక్షులు మంచర్ల టవీ వీరభద్రం ఆధ్వర్యంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎస్టీయు సంఘం ఆవిర్భవించి 75 వసంతాలు పూర్తి చేసుకొని 76వ వసంతంలోకి ప్రవేశించిందని అన్నారు. విద్యాభివృద్ధికి పాటుపడుతూనే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించే సంఘం అవసరమని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులకు, విద్యార్థులకు తనవంతు సహకారం అందిస్తానని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ, అటవీ ప్రాంతంలో ఉన్న ఉపాధ్యాయులు వారి సేవలను విద్యార్థులకు అందించి వారిని ఉన్నత స్థానంలో నిలిపే విధంగా కష్టపడాలని కోరారు. కాగా ఈ సందర్భంగా క్యాలెండర్, డైరీ ని ఆవిష్కరించి ఉపాధ్యాయులకు సిఐ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు సంఘం ప్రధానకార్యదర్శి వాంకుడోతు రాంబాబు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు బానోత్ విజయ్, జిల్లా నాయకులు ఎస్.బి నాయుడు, మంద రవీందర్, బి. సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.



# నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్, హనుమకొండ జిల్లా సభ్యులు అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ కాన్ఫరెన్స్ హాల్‌లో ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా గెజిటెడ్ అధికారు సహకారంతో ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా అందజేస్తున్నామని, జిల్లా అభివృద్ధి దిశలో పని చేయుటకు ఉద్యోగులు, అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎన్నమనేని జగన్మోహన్‌రావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు మురళీధర్‌రెడ్డి, కార్యదర్శి డా.ప్రవీణ్ దకుమార్, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్ వో వాసుచంద్ర, టీజీవో జిల్లా అధికారుల విభాగం అధ్యక్షులు శ్రీనివాస్‌కుమార్, మేన శ్రీను, హరిప్రసాద్, తహసీల్దార్ రాజ్‌కుమార్, సురేష్‌కుమార్, అన్వర్, హుస్సేన్, మాధవరెడ్డి, శేషు, డా.ప్రభాకర్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, రాజేష్ కుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# రంగనాయకుల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**-అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ మాజీ అధ్యక్షుడు ఈగ మల్లేశం**



పోచమ్మమైదాన్, జనవరి 2, ప్రభాతవార్త
నూతన సంవత్సరం, వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ మాజీ అధ్యక్షులు ఈగ మల్లేశం సోమవారం ప్రాచీన ప్రసిద్దిగాంచిన కాశిబుగ్గలోని శ్రీ రంగనాయకుల ఆలయంలో ఉత్తర ద్వారా దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటగా ఆలయ ప్రధానార్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు ఈగ మల్లేశంకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి సమీపంలోని శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయం కూడా సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ అర్చకులు ఆలయ సాంప్రదాయ ప్రకారంపూలమాలలు వేసి స్వామివారి కండువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతున్ని కోరుకోవడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఆలయ అభివృద్ధికి తాను తప్పక కృషి చేస్తానని, ప్రభుత్వం కూడా ఈ ఆలయాన్ని గుర్తించి దేవాదాయ శాఖలో చేర్చుకోవడం ద్వారా ఆలయం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ కక్కే సారయ్య, ఆలయ అధ్యక్షులు వంగరి రవి, పాశికంటి రమేష్ వెంకటేశ్వర్లు, నాగేశ్వర్‌రావు, చిమ్మని గోపి, వీరస్వామి, అజయ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పదవీ బాధ్యతలుచేపట్టిన వరంగల్ 2 డిపో మేనేజర్

సంగెం, జనవరి 2, ప్రభాతవార్త
గడిచిన సంవత్సరం వరంగల్ జిల్లా 2 డిపో మేనేజర్‌గా పనిచేసిన కే. సత్యనారాయణ హైదరాబాద్ పికెట్ డిపోకు బదిలీ కావడంతో ఇదే పికెట్ డిపో స్థానంనుంచి బదిలీపై వచ్చిన వరంగల్ 2 డిపో మేనేజర్‌గా జి. సురేష్ సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. దీంతో డిపోకు చెందిన ఆఫీస్ సూపరిండెంటెండ్, ట్రాఫిక్ ఇన్‌స్ట్రక్షన్ సీఐ నజియా సుల్తానా, గ్యారేజ్ అసిస్టెంట్ ఎంఎఫ్‌తో కలిసి డ్రైవర్లు, కండక్టర్లు, ఆఫీస్ సిబ్బంది, మెకానిక్ గ్యారేజీ సిబ్బంది, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి మేనేజర్ సురేష్‌ను మర్యాద పూర్వకంగా కలిసి డీఎంను ప్రతి ఒక్కరు అత్యంత ఆనందంతోపలకరిస్తూ పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ ఉమ్మడిజిల్లా డిపోలకు చెందిన సిబ్బంది. ప్రతీ ఉద్యోగి మన ఆర్టీసి మన సంస్థ అనే దృక్పథంతో సంస్థను లాభాల బాటలో నడిపించి ఉమ్మడి జిల్లాలోనే 2 డిపోను అగ్రస్థానంలో నిలపాలని సిబ్బందిని ఆకాంక్షించారు.



# ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని పట్టిష్టంగా అమలు చేయాలి



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని సక్రమంగా అమలు చేసి బాధితులకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని గ్రీవెన్స్‌లో సోమవారం హన్మకొండ కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతుకు డీబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిలువేరు భిక్షపతిలు వినతిపత్రం అందించి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంలో మంచు రాజేందర్, భిక్షపతి, బిల్లా కలెక్టర్‌కి తెలియజేస్తూ డిసెంబర్ 23వ తేదిన ఎస్సీ, ఎస్టీ అత్యాచార పెండింగ్ కేసుల, నష్టపరిహారాన్ని బాధితులతో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన బాధితుల ఆవేదనను కలెక్టర్‌కు తెలియజేశారు. ముఖ్యమంత్రి అధ్యక్షతన రాష్ట్ర స్థాయి హైపవర్ విజిలెన్స్ అనండ్ మానిటరింగ్ కమిటి ఏర్పాటు చేసి క్రమం తప్పకుండా జనవరి, జులై మాసాలలో సంవత్సరానికి రెండు సార్లు చట్టాలపై సమీక్ష చేయాలని కోరారు. ఎస్సీ ఎస్టీ కమీషన్‌కు చైర్మన్‌ను, సభ్యులను ఎంటనే నియమించాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల చివరి రోజు పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించాలని దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. కలెక్టర్ రాజీవ్ గాంధీహనుమంతు స్పందిస్తూ పౌర హక్కుల దినోత్సవం జరిపేంచే విధంగా చూస్తామని చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొర్ర సంపూర్ణ, జిల్లా కార్యదర్శులు మేకల అనిత, సిలువేరు వన్యశ్రీ, సురేష్, మంచు నరేష్, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్నను దర్శించుకున్న 'మార్నేని'

ఐనవోలు,జనవరి2,ప్రభాతవార్త
ఐలోని మల్లికార్జునస్వామివారిని సోమవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా సహకార బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం డిసిసిబి చైర్మన్‌ను ఆలయ జూని యర్ అసిస్టెంట్ అద్దంకి కిరణ్, అర్చకులు స్వామివారి శేషవస్త్రాలతో సత్కరించారు.ఆయన వెంట జో



# కాలయాపన లేకుండా సమస్యలను పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీహనుమంతు**



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులకు ఎలాంటి కాలయపాన లేకుండా తక్షణమే స్పందించి పరిష్కరించవల్సింగా హన్మకొండ జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో జిల్లా నలుమూలల నుంచి వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం వచ్చిన వినతులను జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి డీఆర్‌వో వాసుచంద్ర, డీఆర్‌డీవో శ్రీనివాస్‌లు తీసుకొని అట్టి వినతులపై తగు చర్యలు తీసుకోవలసిందిగా ఆయా శాఖల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎండబ్ల్యూవో శ్రీనివాస్, డీబ్ల్యూవో సబిత, డీసీఎస్‌వో వసంతలక్ష్మి, డీఎల్‌పీవో కల్పన తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పోలీస్ కమీషనర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ



పోచమ్మమైదాన్, జనవరి 2, ప్రభాతవార్త
నూతన సంవత్సరం, ఇటీవల పోలీస్ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన నగర పోలీస్ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన నగర పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య కమీషనర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడంతో పాటు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోల్డెన్ డైమండ్ మర్చంట్ అసోసియేషన్ తోట హరీష్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజావాణిలో ప్రజల నుంచి వినతులు



ప్రభాతవార్త, పోచమ్మమైదాన్
బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో నగర కమీషనర్ ప్రావీణ్య పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం 59 ఫిర్యాదులు రాగా, విభాగాల వారిగా అందిన ఫిర్యాదులు ఇంజనీరింగ్ విభాగం 11, టౌన్ ప్లానింగ్ విభాగం 32, పన్నుల విభాగం 07, ప్రజారోగ్య శానిటేషన్ విభాగం 2, నీటి సరఫరా విభాగం 7,గా అధికారులు తెలిపారు. ముఖ్యంగా కొంతమంది ఫిర్యాదుదారులు టౌన్ ప్లానింగ్ విభాగంలో గత కొంతకాలంగా ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారుల నుంచి ఎటువంటి స్పందన రావడంలేదని పలువురు ఫిర్యాదుదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ రవీందర్ యాదవ్, ఎస్ఈలు కృష్ణారావు, ప్రవీణ్ చంద్ర, సిటీ ప్లానర్ వెంకన్న, సెక్రటరీ విజయలక్ష్మి, డిప్యూటీ కమీషనర్లు అనిసుర్ రషీద్, జోనా, సీహెచ్ఓ శ్రీనివాసరావు, బయాలజిస్ట్ మాధవరెడ్డి, డీఎఫ్ఓ శంకర్ లింగం, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్ వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యుట్యూబ్ రిపోర్టర్ శంకర్‌పై కేసు నమోదు చేయాలి

**సోషల్ మీడియాలో అవాస్తవాలు ప్రచారం చేస్తే ఊరుకోం : కుసుమ సతీష్ బాబు**



వరంగల్ ప్రభాతవార్త డిసెంబర్ 2:

తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ కుమార్‌పై యుట్యూబ్ ఛానల్ వేదికగా జరుగుతున్న అసత్య ప్రచారాలను ఖండిస్తూ సోమవారం వరంగల్ మిల్స్ కాలనీ ఇన్స్‌పెక్టర్ మస్కా శ్రీనివాస్ కు వరంగల్ జిల్లా ఐటీ సోషల్ మీడియా సెల్ కన్వీనర్ ఆడెపు వెంకటేష్ ఆధ్వర్యంలో పిర్యాదు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెంట్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ పై బిజెపి నాయకుల మీద అవాస్తవాలను, ప్రచారం చేస్తూ యుట్యూబ్ ఛానల్, ట్విట్టర్ వేదికగా తనను తాను గా జర్నలిస్ట్ అని చెప్పుకుంటున్న శంకర్ అసత్య ప్రచారాలు చేస్తూ కించపరచడం జరుగుతుంది. అనుచిత వాక్యాలు చేసిన జర్నలిస్టు శంకర్ పై చర్యలు తీసుకోవాలని మిల్స్ కాలని పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగింది. గత కొన్ని రోజుల క్రితం నాస్తికుడు బైరి నరేష్ చేసిన వాఖ్యలపై పెద్ద ఎతున్న హిందువులు,అయ్యప్ప భక్తులు నిరసనలు తెలియచేసి పలు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయడంతో నరేష్ ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. అది జీర్ణంచుకోలేక శంకర్ కొంత మంది బండి సంజయ్‌తో నరేష్ సంభందాలు ఉన్నట్టు ఫేక్ వ్రాతలు ఫేక్ ఫోటోలు సృంచడాన్ని బిజెపి ఖండిస్తుందని అన్నారు ఆడెపు వెంకటేశ్ వరంగల్ తూర్పు నియోజకవర్గం ఐటి సోషల్ మీడియా కన్వీనర్ ఇనుముల అరుణ్ జిల్లా సోషల్ మీడియా టీం ఖండించడం జరిగింది. ఈ దృష్ట్యా చరం చేస్తున్న వ్యక్తులను తక్షణమే అరెస్ట్ చేసి వీరిపై కూడా పిడి యాక్ట్ నమోద్ చేయాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియా టింకు మద్దతుగా బిజెపి జిల్లా నాయకులు కార్పొరేషన్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, రత్నం సతీష్ షా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అప్ప విద్యాసాగర్, రాష్ట్ర నాయకులు సముద్రాల పరమేశ్వర్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, పిట్టల కిరణ, ఎరుకల రఘునారెడ్డి ,తూర్పు నియోజకవర్గ కన్వీనర్ పొట్టి శ్రీనివాస్ గుప్తా, బీజేవైఎం కన్వీనర్ రజినీష్, మజ్దూర్ ఐటిసెల్ కన్వీనర్ రాజు, డివిజన్ అధ్యక్షులు చంద్రమోహన్, రవీందర్ ప్రసాద్ వరంగల్ తూర్పు నాయకులు అంకాల జనార్ధన్ కోమాకుల నాగరాజ్ కోట సతీష్ వెంకన్న పరమేష్ శివ ఆదిత్య వేణు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా బర్ధన్ వర్ధంతి వేడుకలు



భీమదేవరపల్లి ప్రభాతవార్త జనవరి 2:

ముల్కనూర్‌లో జాతీయ సిపిఐ నాయకులు బర్ధన్ వర్ధతి వేడుకలు సిపిఐ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. సోమవారం రోజున మండలం సిపిఐ కార్యదర్శి ఆధరి శ్రీనివాస్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. బర్ధన్ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ కార్యదర్శిగా బర్ధన్ సుదీర్ఘకాలం పని చేసి సిపిఐ పార్టీ భావజాల వ్యాప్తి కోరకు తీవ్రమేన కృషి చేశారని కొనియాడారు. బర్ధన్ సలహాల సూచన మేరకు అప్పుడు ఉన్న ప్రభుత్వాలు సిపిఐ నాయకుల మాటకు విలువ ఇచ్చి పార్లమెంట్‌ల్లో కొత్త చట్టాలు తీసుకురావడం జరిగిందని ఉపాధ్యాయ చట్టం కొరకు తీవ్రగా కృషి చేసిన వ్యక్తుల్లో బర్ధన్ ఒకరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమేక్య జిల్లా కార్యదర్శి మంచాల రమ సిపిఐ నాయకులు మంచాల తిరుపతి ఆదర రమేష్ ఉమా బాల రాజు స్వప్న మానస తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభలు విజయవంతం చేయండి



భీమదేవరపల్లి ప్రభాతవార్త జనవరి 2:

బెంగళూరులో జరిగే ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభలు విజయవంతం చేయాలని జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం రోజున ఎమార్పీఎస్ హుస్నాబాద్ ఇంచార్జ్ మాట్ల వెంకటస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హన్మకొండ జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు సోషలిస్ట్ పార్టీ నాయ కులు మంద రాజు మాదిగా బండారి సురేందర్ జిల్లా నాయకులు ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగా పిలుపుమేరకు భీమదేవరపల్లి వేలేరు మండలంల్లోని దళిత బహుజన నాయకులు ఈనెల 11న బెంగళూరుల్లో జరిగే జాతీయ మహ సభలను ఎంసీఎస్ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహజన సోషలిస్ట్ పార్టీ కోఆర్డినేటర్ గంగారపు శ్రీనివాస్ మండల సీనియర్ నాయకులు రేణిగుంట బిక్షపతి తాళ్లపల్లి మధుకర్ మహేందర్ ఆయిల్నాక స్వామి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# చైత్ర శ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భగవద్గీత పంపిణీ



ఖిల్లా వరంగల్, డిసెంబర్ 26, ప్రభాతవార్త:

ముక్కోటి ఏకాదశి పండుగను పురస్కరించుకొని సోమవారం ఖిల్లా వరంగల్ చైత్ర శ్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలైన మార్గం రమాదేవి, మార్గం విస్సుత ఆధ్వర్యంలో కాకతీయ యోగా టీం సభ్యులకు, ఖిల్లా వరంగల్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు భగవద్గీత పుస్తకాలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా మార్గం రమాదేవి మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా ముందుముందు మరిన్ని సామాజిక కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సంతకాల రవీందర్, గడ్డమానేని గణేష్, రమా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీవారి సేవలో ఎమ్మెల్యే దంపతులు



ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

నూతన సంవత్సరం ప్రారంభమైన రెండవ రోజు సోమవారం వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వాణి దంపతులు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామిని ప్రాత: కాలమున ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకుని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. సీఎం కేసీఆర్ పాలన మంత్రి కేటీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని భగవంతున్ని వేడుకోవడం జరిగిందన్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామిని ఉత్తరద్వారం ద్వారా దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు దిడ్డి కుమారస్వామి, గందె కల్పన నవీన్, పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## లా అండ్ ఆర్డర్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

**..వరంగల్ ఎ.సి.పి కలకోట గిరికుమార్**



వరంగల్ క్రైమ్ ప్రభాతవార్త జనవరి 2:

లా అండ్ ఆర్డర్ పై ప్రత్యేక దృష్టి సారించాలని వరంగల్ ఎ.సి.పి కలకోట గిరి కుమార్ సోమవారం మిల్స్‌కాలనీ ఇన్స్‌పెక్టర్ ముస్కు శ్రీనివాస్, ఎస్సైలు సిబ్బందితో సమీక్ష సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగాఎ.సి.పి మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక డ్రైవ్ లు, సూచికలు ఏర్పాటు చేయాలి. బహిరంగ ప్రదేశాల్లో మత్తు, మద్యం, సేవించ కుండా తనిఖీలు నిర్వహించి కట్టడి చేయాలి అర్ధ రాత్రి వరకు మీటింగులు పెట్టకుండా నివారణ చర్యలు తీసుకోవాలి. యువత అతివేగం, ట్రిపుల్ డ్రైవింగ్ జల్సాలకు పాల్పడ కుండా కౌన్సిలింగ్ ఇప్పించాలి. ప్రభుత్వం నిషేధిత గుట్కా, గంజాయి, ప్రబరిల్లకుండా ప్రత్యేక నిఘా పెట్టాలి. తల్లి దండ్రులను తమ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించేల చర్యలు తీసుకోవాలి. వివాహలకు పార్టీలకు డి.జేలతో న్యూసెన్స్ చేస్తే కేసులు నమోదు చేయాలి. ఎప్పుడైన ఎక్కడైనా స్థానిక ప్రజలకు విఘాధం కలిగిస్తే కటిన చర్యలు తీసుకోవాలి. అల్లరి మూకలు,మద్యం మత్తులో ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే 100 కు డయల్ చేయాలి. ఒక వెళ స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుంది. సామాన్యులకు సైతం న్యాయం జరుగుతుందని నమ్మకం కలిగించాలి. స్నేహ పూర్వక పోలీసుల సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

## సర్పంచ్ లను ఆదుకోవాలని కాంగ్రెస్ ధర్నా

**సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన నాయకులు**



భీమదేవరపల్లి ప్రభాతవార్త జనవరి 2:

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సర్పంచులు ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ధర్నా చేపట్టారు. సోమవారం రోజున ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊసకోయిల ప్రకాష్ ధర్నా కార్యక్రమంలో పాల్గొని కేసీఆర్ దిష్టి బొమ్మను దగ్ధం చేసి అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీ నిధులు సక్రమంగా విడుదల చేయక పోవడంతో గ్రామ సర్పంచులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీ నిధులను పక్కదారి చట్టిస్తూ దుర్వినియోగం చేస్తుందని ఇందిరాపాల్కో దగ్గర జరిగే ధర్నా కార్యక్రమానికి బయలుదేరిన భీమదేవరపల్లి కాంగ్రెస్ కార్యకర్తలు అరెస్ట్ చేయడం అమానుషమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు గుడి కందుల శంకరయ్య కిసాన్ మోర్చా అధ్యక్షులు ఒల్లాల రమేష్ ఎస్సీ సెల్ అధ్యక్షులు తాళ్లపల్లి కిరణ్ బీసీ సెల్ అధ్యక్షులు పొన్నాల మురళి చిట్కూరి రామచంద్రం గణబోయిన కొమురయ్య మాట్ల మొగాలి సమ్మయ్య మాదుగుల గోపి, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.




## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

**స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి2 ప్రభాతవార్త :**
టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర సూచనల మేరకు ధర్నాచౌక్ వద్ద కాంగ్రెస్‌పార్టీ తరుపున సోమవారం చేపట్టిన ఆందోళనకు పిలుపునిచ్చిన నేపథ్యంలో రాష్ట్రంలోని సర్పంచ్‌లకు



మద్దతు యూత్ కాంగ్రెస్ ఆధ్వరనయంలో స్థానిక బస్టాండ్ వద్దజాతీయ రహదారిపై సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా మండలంలో కాంగ్రెస్‌పార్టీ యూత్‌కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ ఐలపాక శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలోని సర్పంచ్‌ల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని, స్థానికసంస్థలపై గ్రామపంచాయతీలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. ఇప్పటికే సర్పంచ్‌లు అప్పులపాలై తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం ఇచ్చిన ట్రాక్టర్లకు ఈఎంఐలు కట్టలేని పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ వెంటనే స్పందించి గత ఏడు నెలలుగా పెండింగ్‌లో ఉన్నటువంటి నిధులు విడుదల చేసి సర్పంచ్‌లను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని శ్రీనివాస్ హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కోరుకొప్పుల మహేందర్, నాయకులు మార్క శ్రీనివాసన, చిల్పూర్ మండల అధ్యక్షుడు గడ్డమీది సురేష్, రాష్ట్ర కిసాన్‌సెల్ నాయకులు సాదం గట్టయ్య, మహిళా మండల అధ్యక్షురాలు చింత జ్యోత్స్న, యూత్‌కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌మారపాక వసంతన, సింగపురం వెంకటయ్య, లవననకుమార్ పాల్గొన్నారు.

## వైభవోపేతంగా ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు

### -శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయంలో ఉత్తర ద్వారా దర్శనం ప్రత్యేకపూజలు

**జనగామ టౌన్, జనవరి2 ప్రభాతవార్త :**
పరమ పవిత్రమైన ముక్కోటి(వైకుంఠ) ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాకేంద్రంలోని శ్రీరామ్‌నగర్‌కాలనీ, మూలబావిలో వెలసిన శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయంలో ఉత్తర ద్వారా దర్శనం, ప్రత్యేకపూజలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. దేవాలయ ప్రధాన అర్చకులు జ్యోతిష్య శిరోమణి, మహర్షి మోహనకృష్ణ భార్గవ వైదిక నిర్వహణలో ప్రాతఃకాల సుప్రభాత సేవతో ప్రారంభించి గోసేవ అనంతర బ్రాహ్మీ ముహూర్తంలో ఉత్తర వైకుంఠద్వార ప్రవేశం శ్రీ సీతారామచంద్రస్వామి, శ్రీ అభయాంజనేయస్వామి వారల దివ్యమూర్తుల దర్శనం, విశేష పూజలు నిర్వహించారు. సేవాకాల అనంతరం భక్తులకు తీర్థప్రసాద గోష్టి, మహదాశీర్వచనంతో వేడుకలు ముగించారు. ఈ పూజా కార్యక్రమాల్లో మాజీ కౌన్సిలర్ గజ్జెల నర్సిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు కందడి మల్లారెడ్డి, పాశం శ్రీశైలం, జక్కా ఉపేందర్‌రెడ్డి, యెలసాని రాంబాబు, తూముకుంట్ల హనుమారెడ్డి, కళ్లెం నాగరాజురెడ్డి, ఉమాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కుర్రెముల సత్యనారాయణ, చిలుముల వేణుగోపాల్, యాద గిరిరెడ్డి, మధుసూదన్, రాంప్రసాద్, అశోక్, కృష్ణమూర్తి, కృష్ణకుమార్ భార్గవ తదితరులు పాల్గొన్నారు.



## సామాన్యప్రజలకు అందుబాటులో జిల్లా న్యాయసేవాధికార సంస్థ

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
జనగామ జిల్లా న్యాయసేవాధికార సంస్థను కోర్టుల ప్రాంగణంలో సోమవారం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భయాన్ వర్చువల్ విధానంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జస్టిస్ పి.నవీన్‌రావు, హైకోర్టు న్యాయమూర్తులు పాల్గొన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థను జనగామ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.శైలజ, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్య ప్రజలకు దగ్గరగా ఉచితంగా సత్వర న్యాయసేవలు, సలహాలు సూచనలు అందించేందుకు 1987సంవత్సరంలో ఈ చట్టం తీసుకరావడం జరిగిందని, ఎప్పుడు న్యాయసేవలు అందించేందుకు సంస్థ ముందుంటుందని అందుకు ప్రజలు ఈసంస్థను వినియోగించుకోవాలని కోరారు. ఎలాంటి కోర్టు కేసులు సమస్యలు ఉన్నా న్యాయసేవా సంస్థ ద్వారా పరిష్కరించుకుని సంతోషంగా ఉండాలన్నారు. అనంతరం జనగామ జిల్లాలో మొదటి న్యాయసేవా సంస్థ ద్వారా కేసును పరిష్కరించారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి సీనియర్ సివిల్ న్యాయమూర్తులు పి.ఆంజనేయులు, ప్రిన్సిపాల్‌జూనియర్ సివిల్ న్యాయమూర్తి పృథ్వీరాజ్, అడిషనల్ జూనియర్ న్యాయమూర్తి సిహెచ్.నర్మద, జనగామ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎన్.రామ్మోహన్‌రావు, జీపీ రాంగోపాల్, పీపీ భిక్షపతి, మున్సిపల్ కమిషనర్ రజిత, మెప్మ పీడీ హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## స్వామి భూలోకానికి వచ్చే శుభసందర్భం వైకుంఠ ఏకాదశి

**లింగాలఘణపురం, జనవరి2 ప్రభాతవార్త :**
ముక్కోటి ఏకాదశి విష్ణు ఆలయాల్లో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ కోదండరామస్వామి దేవస్థానం నవాబుపేట ఎంతో పూర్వకాలం నుంచి పేరుపొందింది. సోమవారం ఈ ఆలయానికి భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు. స్వామివారి దర్శనార్థం స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ వర్క్ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్ హాజరై మాట్లాడుతూ కోటిపుణ్యాలకు సాటి ఒక ముక్కోటి ఏకాదశి విశిష్టత, ఏడాదికి 24ఏకాదశులు వస్తాయి. సూర్యుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశినే వైకుంఠ ఏకాదశి లేదా ముక్కోటి ఏకాదశిగా పిలుస్తారు. సూర్యుడు ధన్సులో ప్రవేశించిన అనంతరం మరక సంక్రమణం వరకు జరిగే సమయం మధ్య ముక్కోటి ఏకాదశి వస్తుంది. ఈరోజున వైకుంఠ వాకిళ్లు తెరుచుకుని ఉంటాయని వైష్ణవ ఆలయాలలోగల ఉత్తర ద్వారం ద్వారా భక్తులు భగవంతుడిని దర్శించుకోవడానికి వైకుంఠానికి తరలివెళ్లే ముక్కోటి దేవతలతో కలిసి స్వామి భూలోకానికి వచ్చే శుభసందర్భం వైకుంఠ ఏకాదశి అన్నారు. పరమపవిత్రమైన ఈరోజున ఉత్తర ద్వారా దర్శనంతో స్వామిని దర్శించుకుంటే జన్మజన్మల పాపాలు తొలగిపోయి పుణ్యలోకాలు ప్రాప్తిస్తాయని అన్నారు. కార్యక్రమంలో ఈవో లక్ష్మీప్రసన్న, జూనియర్ అసిస్టెంట్ మోహన్, గ్రామసర్పంచ్ బూడిద జయరాజేశ్వర్, దేవస్థానం కమిటీ వర్క్ చైర్మన్ తీగల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బూడిద రాజు, జీడికల్ దేవస్థానం డైరెక్టర్ బొల్లంపల్లి వెంకటేశ్వర్లు, తీగల సుజాత, చింతల రాములు, బూడిద పద్మ, ఉప్పలయ్య, కోతిశోభ రాజు, రంపెకుమార్, తండాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌పార్టీ నాయకుల ముందస్తు అరెస్టు

**జనగామ టౌన్, జనవరి2 ప్రభాతవార్త :**
స్థానిక సంస్థలు, గ్రామపంచాయతీలపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవరిస్తుందని, కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు ఇచ్చిన రూ.35వేల కోట్ల నిధులను దొంగచాటుగా వేరే అకౌంట్లకు బదిలీ చేసిందని, జీపీలకు ప్రతినెలా స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్‌నుంచి మౌలిక సదుపాయాల కల్పనకు జీతభత్యాలకు, అత్యవసరాల గురించి విడుదల చేయాల్సిన 250కోట్లను ఏడు నెలలుగా నిలిపివేయడంతో జీపీల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని, జీపీల సమస్య పరిష్కారానికి సర్పంచ్‌ల హక్కులసాధనకోసం టీపీసీసీ రాజీవ్‌గాంధీ పంచాయతీరాజ్ సంఘటన ఆధ్వర్యంలో టీపీసీసీ ఆదేశాల మేరకు సోమవారం ఇందిరపార్కు వద్ద భారీ ధర్నా పిలుపులో భాగంగా జనగామ కాంగ్రెస్‌పార్టీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయినవారిలో జిల్లా కాంగ్రెస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజి, పట్టణకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు ధర్మపురిశ్రీనివాస్, పట్టణ కిసాన్‌సెల్ అధ్యక్షుడు మోటె శ్రీనివాస్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి.మజీద్, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, మహేశ్వరం శ్రీనివాస్, జయమల్లేశ్, కర్రెరాములు, సుల్తాన్‌గోవిందరెడ్డి, సౌడ మహేష్, పులిగిల్ల శివ, బేజాడి హరీష్ ఉన్నారు.

**-బచ్చన్నపేటలో..:**
టీపీసీసీ ఆదేశాల మేరకు సోమవారం ఇందిరపార్కు వద్ద భారీ ధర్నా పిలుపులో భాగంగా బచ్చన్నపేట కాంగ్రెస్‌పార్టీ నాయకులు తరలివెళ్లకుండా ముందస్తుగా అరెస్టుచేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయినవారిలో మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంచ వెంకట్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి, ఓబీసీ జిల్లా వైస్‌చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్, టౌన్‌వైస్‌ప్రెసిడెంట్ అల్వాల రమేష్, కనకరాజుగౌడ్ ఉన్నారు.

**-పాలకుర్తిలో..:**
టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని సర్పంచ్‌ల సమస్యలపై ధర్నాచౌక్ వద్ద సోమవారం కాంగ్రెస్ ఆందోళనకు పిలుపునిచ్చిన నేపథ్యంలో మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులను పోలీసులు ముందస్తుగానే అరెస్టుచేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండలపార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, హరీష్, మహేష్, భాస్కర్, బైరుభార్గవ్, కమ్మగాని శ్రావణ్, బత్తిని అశోక్, గడ్డం బాబు ఉన్నారు.

**-జఫర్‌గడ్‌లో..:**
సర్పంచ్‌ల సమస్యలపై ధర్నాచౌక్ వద్ద సోమవారం కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన ఆందోళన నేపథ్యంలో జఫర్‌గడ్ మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు తరలివెళ్లకుండా పోలీసులు ముందస్తుగా వారిని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో మాజీ మార్కెట్ చైర్మన్ అన్నెబోయిన భిక్షపతి, యూత్ కాంగ్రెస్ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ అధ్యక్షులు తాటికాయల రాజేందర్, ఉపసర్పంచ్ నంచర్ల యాదగిరి, గ్రామశాఖ అధ్యక్షులు మామిడి శ్రీనయ్య పాల్గొన్నారు.









# ప్రిన్సిపాల్ వైఖరికి నిరసనగా గురుకుల బాలికల నిరసన

**-జాతీయ రహదారిపై**

**బైఠాయించి నినాదాలు**

*కాటారం, జనవరి 2, (ప్రభాతవార్త)*



కాటారం మండలకేంద్రంలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినీలు సోమవారం తెల్లవారు జామునే రోడ్డెక్కి నిరసన గళాన్ని వినిపించారు. జాతీయ రహదారిపై బైఠాయించి ప్రిన్సిపాల్ వైఖరికి నిరసనగా నినాదించారు. ప్రిన్సిపాల్‌ను వెంటనే బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థినీల ధర్నాకు చీమల రాజు తదితర నాయకులు మద్దతు ప్రకటించారు. గురుకులంలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీలకు కనీస స్వేచ్ఛ లేకుండా ప్రిన్సిపాల్ వ్యవహరిస్తున్నారని అన్నారు. పేరెంట్స్ పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తున్నారని, విద్యార్థినిలు అస్వస్థకు గురైనా చికిత్స కోసం ఆసుపత్రికి కాలినడకన తీసుకెళ్తున్నారని విద్యార్థినీలు వాపోయారు. వెంటనే ప్రిన్సిపాల్‌ను బదిలీ లేదా సస్పెండ్ చేసే దాకా నిరసనను విడబోమని భీష్మించుకు కూర్చున్నారు. కాటారం ఎస్ఐ శ్రీనివాస్ సిబ్బందితో రంగ ప్రవేశం చేసి విద్యార్థినీలకు నచ్చజెప్పి సమస్యలను పరిష్కారం అయ్యేలా చూస్తామనడంతో ధర్నాను విరమింపజేశారు. ఈవిషయమై ప్రిన్సిపాల్ చైతన్య మాట్లాడారు. డిసెంబర్ 31న రాత్రి డిజే పెట్టాలని విద్యార్థినులు కోరగా తిరస్కరించినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి ఈవెంట్స్‌లో పాల్గొంటే రెండు బహుమతులు వచ్చినట్లు తెలిపారు. బోధన, భోజనం సక్రమంగానే జరుగుతున్నాయని, ఎవరో కావాలనే విద్యార్థినీలను పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. నిబంధనలు కఠినతరంగా ఉండడం వల్లే ఇలాంటి సంఘటన జరిగి ఉంటుందని ఎసై అభిప్రాయపడ్డారు. విషయం తెలుసుకున్న ఎంపిపి పంతకాని సమ్మయ్య విద్యార్థినీల సమస్యలను జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా దృష్టికి తీసుకెళ్లారు. ప్రిన్సిపాల్‌పై వచ్చిన విద్యార్థినీల ఆరోపణలపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు పేర్కొన్నారు.

# విద్యార్థినీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**-గిరిజన గురుకులాల**

**ఆర్‌సిఓ రాజ్యలక్ష్మీ**

**-గిరిజన గురుకుల బాలికల**

**పాఠశాలలో ఆర్‌సిఓ విచారణ**

*కాటారం, జనవరి 2, (ప్రభాతవార్త)*



విద్యార్థినీలు రోడ్డుపై బైఠాయించిన విషయంపై గిరిజన గురుకులాల ఆర్‌పిఓ రాజ్యలక్ష్మీ స్పందించారు. ఈవిషయమై గిరిజన గురుకుల పాఠశాలను పరిశీలించి వారి వద్ద నుండి వివరాలు సేకరించినట్లు తెలిపారు. విద్యార్థులకు తలెత్తుతున్న సమస్యలు తదితర విషయాలపై ఆరా తీసినట్లు తెలిపారు. గత 15రోజుల క్రితం ఈపాఠశాలను తనిఖీ చేయగా విద్యార్థినీల నుండి ఎలాంటి సమస్యలు తెలుపలేదని, అనుకోకుండా ఇలాంటి సమస్యలు ఉన్నాయని ఇలాంటి సంఘటనల ద్వారా తెలుపుతున్నట్లు వివరించారు. విద్యార్థినీల యొక్క డిమాండ్స్ ఏంటనేవి ఇప్పటికే మాద్వారా అయ్యేవి చేసినట్లు తెలిపారు. ఇంకా కొన్నిటిని జిల్లా కలెక్టర్, గురుకుల అధికారులకు నివేదిస్తామని, వారి నిర్ణయాల మేరకు మాత్రమే చర్యలు తీసుకుంటామని వివరించారు. విద్యార్థుల సమస్యలు జెన్యూన్‌గా కావో తెలుసుకొని, ఈవిషయమై మరోక్కమారు పరిశీలించుకొని ఉన్నతాధికారులకు నివేదికను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఖచ్చితంగా ఈచర్య జరగడానికి మాత్రం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈవిచారణలో కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య, యంపిడిఓ పెద్ది ఆంజనేయులు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్.చైతన్య తదితరులు ఉన్నారు.

# మహేష్ కుటుంబానికి రూ.50వేల సహాయం

*మహాముత్తారం, జనవరి 2, (ప్రభాతవార్త)*

ఇటీవల పోలీస్ ఈవెంట్స్‌లో తీవ్ర అస్వస్థకు గురై మరణించిన మహేష్ కుటుంబానికి ప్రైమ్9 న్యూస్ ఛానల్ హెడ్(సిఈఓ) బండి రఘువీర్ ఆధ్వర్యంలో రూ.50వేల ఆర్థిక సహాయంను సోమవారం మహేష్ తల్లిదండ్రులకు అందజేశారు. మహేష్ మరణం తీరని లోటని సంస్థ తరపున మహేష్ చాలా చురుకైన క్రికెట్ ప్లేయర్ అని గుర్తు చేసుకున్నారు. ప్రైమ్9 న్యూస్ ఛానెల్, టెక్ ట్రీ సాఫ్‌టవేర్ కంపెనీ లిమిటెడ్ బండి రఘువీర్, వైస్ ప్రెసిడెంట్ అభినవ్‌ల మద్దతుకు ధన్యవాదాలు తెలిపారు.



# ముందస్తు అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

**-ఎంపిపి పంతకాని సమ్మయ్య**

*కాటారం, జనవరి 2, (ప్రభాతవార్త)*



ముందస్తు అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య అన్నారు. టిపిసిసి పిలుపు మేరకు ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు ఇందిరాపార్క్ వద్ద చేపట్టిన ధర్నా కార్యక్రమానికి బయలుదేరిన కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఎంపిపి సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్ మాట్లాడుతూ..గ్రామాలల్లో సర్పంచ్‌లకు నిధులు, పెండింగ్ బిల్లులు రాక అప్పుల పాలు అయి ఎంతో మంది సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, సర్పంచ్‌లకు అండగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, పెండింగ్లఓ ఉన్న బిల్లులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కాటారం మండలంలో అధికార పార్టీకి చెందిన చిదినేపల్లి ఉపసర్పంచ్ బాల్నే తిరుపతి పెండింగ్ బిల్లులు రాక, చేసిన అప్పులు తీర్చలేక ఒత్తిడికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఇలాంటి ఆత్మహత్యలకు తెలంగాణ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు సర్పంచ్‌ల పాలిట శాపంగా మారి వాళ్ల ప్రాణాలు పోవడానికి కారణం అవుతున్నాయన్నారు. బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలకు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు సహనంతో ఉండాలని ఆత్మహత్య సమస్యలకు పరిష్కారం కాదని ప్రభుత్వాలపై తిరుగుబాటు చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చి తీరుతుందని, అన్ని సమస్యలు పరిష్కరించి అన్ని వర్గాలకు న్యాయం చేస్తామని, మరొక్క సారీ ఇందిరమ్మ కలలు కన్న స్వరాజ్యం తీసుకు వద్దామని, అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని కోరారు. అరెస్ట్ అయిన వారిలో ఎంపిపి పంతకాని సమ్మయ్య, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, శంకరాంపల్లి సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్, ఇబ్రహీంపల్లి గ్రామ అధ్యక్షుడు బాపు, యూత్ నాయకులు రాజమౌళి తదితరులు ఉన్నట్లు తెలిపారు.




# ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి..

**-మల్లన్న స్వామిని దర్శించుకున్న ఎంపిపి సమ్మయ్య**

*కాటారం, జనవరి 2, (ప్రభాతవార్త)*



కాటారం మండలంలోని మద్దిపెల్లిలో గల శ్రీ మల్లికార్జున బోనాల సందర్భంగా సోమవారం కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య కాంగ్రెస్ నాయకులతో కలిసి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయంలో పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పోలీసు అధికారులతో జాతర ఏర్పాట్లపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపిపి సమ్మయ్య మాట్లాడుతూ..మండల ప్రజలు ఆయురారోగ్యాలతో, పాడి పంటలు సమృద్ధిగా పండి అందరూ సుభిక్షంగా ఉండాలని స్వామి వారిని వేడుకున్నట్లు ఎంపిపి తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిపితో పాటు సర్పంచ్ గంటి లక్ష్మీ, ఎంపిటీసీ మహేష్ రవీందర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కొట్టె శ్రీహరి, మాచర్ల రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు కదారి విక్రమ్, అశోక్, శ్రీకాంత్, దేవేందర్, రాజు, యాదవ సంఘం నాయకులు చంద్రయ్య, కొమురయ్య, దేవేందర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టులు


*మల్హర్‌రావు, జనవరి 2, (ప్రభాతవార్త)*



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయతీ నిధుల విషయంలో ఆడుతున్న డ్రామాకు ఇందిరా పార్కు వద్ద చేపట్టే నిరసన కార్యక్రమానికి టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఇందిరా పార్కు వద్ద ధర్నా చౌక్‌కు బయలు దేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితెల రాజయ్య, ప్యాక్స్ డైరెక్టర్ సంగం రమేష్, నాయకులు గద్దం ప్రేమ్, యూత్ నాయకులు లకావత్ సవేందర్, నవీన్, సలాదిలను సోమవారం కొయ్యూర్ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి కొయ్యూర్ ఠాణాకు తరలించారు. ఈసందర్భంగా బడితెల రాజయ్య మాట్లాడుతూ..ముందస్తుగా కాంగ్రెస్ శ్రేణులను అక్రమంగా అరెస్ట్ చేసి, పోలీస్ స్టేషన్‌కు తరలించడం అప్రజాస్వామికమన్నారు. శాంతియుతంగా ధర్నా చేసే హక్కును హరించడం దొరల పాలనకు నిదర్శనం అని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో కేసిఆర్ పతనం తప్పతదని హెచ్చరించారు.

# మహేష్ కుటుంబాన్ని పరామర్శించిన కర్రు నాగయ్య

*మహాముత్తారం, జనవరి 2, (ప్రభాతవార్త)*



మహాముత్తారం మండలకేంద్రానికి చెందిన లింగమల్ల మహేష్ ఇటీవల నిర్వహించిన పోలీస్ ఈవెంట్స్‌లో అస్వస్థకు గురై మరణించగా సోమవారం మహేష్ దశదిన కర్మ సందర్భంగా వారి కుటుంబాన్ని కర్రు నాగయ్య పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం ఆర్థిక సహాయంను అందజేశారు. మహేష్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. నాగయ్య వెంట లింగమల్ల వెంకటస్వామి తదితరులు ఉన్నారు.

# ఉత్పత్తి పెంపునకు ప్రణాళికలు

**-నష్టాలను అధిగమిస్తాం**

**-ఏరియా జీఎం బళ్లారి శ్రీనివాసరావు**

**భూపాలపల్లి, జనవరి 02, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియాలో ఉత్పత్తి పెంపునకు ప్రణాళికలు రూపొందించటం జరిగిందని జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం స్థానిక జీఎం కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియాలోని గనులలో గతంలో 6,7 వేల టన్నుల ఉత్పత్తి నమోదు కాగా గత డిసెంబర్ మాసంలో సరాసరి 9610 నమోదు చేశామని, రానున్న మూడు మాసాలలో మరింత పెంచుటకు గనుల వారిగా ప్రణాళికలు రూపొందించటం జరిగిందని, ఇందుకు సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు సహకరించాలని సూచించారు. ఓసీపీ 03లో భూసేకరణ సమస్యతో గనిలో 15 రోజుల పాటు ఉత్పత్తికి ఆటంకం కలిగిందని, సీఎండీ సహాయంతో భూసేకరణ సమస్యను అధిగమించి ఉత్పత్తి దిశగా పయనం చేస్తున్నామని అన్నారు. కేటికే 5గనిలో కొంత బొగ్గు విషయంలో వెనుకబడి ఉన్నప్పటికి 1వ సీంలో కేవింగ్ చేయాలని నిర్ణయించామని వెల్లడించారు. కేటికే 8వ గనిలో గుత్తేదారు రోజుకు గతంలో 150 టన్నులు మాత్రమే ఉత్పత్తి చేయగా కొద్ది రోజుల నుండి 250 టన్నులు చేస్తున్నారని, అండర్ గ్రౌండ్ గనుల నుండి రోజుకు 4 వేలు, ఓసీపీలలో 6,7 వేల టన్నులను ఉత్పత్తి చేయటం ద్వారా కొంత నష్టాలను తగ్గించుకునే అవకాశం ఉందని అన్నారు. అంతే కాకుండా డిసెంబర్ మాసంలో 30 శాతం కార్మికులు గైరా ్హజర్ అయినందున కార్మికులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని. సింగరేణి వ్యాప్తంగా రక్షణ పరంగా తగు చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి రోజు షిఫ్టు సమయంలో రక్షణ విషయంలో అవగాహన కల్పించటం జరుగుతుందని అన్నారు. వాస్తవానికి రక్షణ విషయంలో యాజమాన్యంతో పాటు కార్మికులు సైతం భాద్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. అయినప్పటికి గత ఏడాది భూపాలపల్లి ఏరియాలో ఫాటల్ ప్రమాదాలు జరగనప్పటికి సీరియస్ ప్రమాదాలు జరగటం కొంత ఆందోళన కలిగిస్తుందని, గత ఏడాది 22 సీరియస్ ప్రమాదాలు జరిగాయన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ఏరియాలో హెల్మెట్



ధరించిన వారిని మాత్రమే విధులకు అనుమతి ఇవ్వటం మూలంగా ప్రమాదాల సంఖ్య తగ్గుముఖం పట్టాయని అన్నారు. గత నెలలో భూపాలపల్లి ఏరియాలో 5.20 లక్షల టన్నులు ఉత్పత్తి చేయాల్సి ఉండగా 2.86 లక్షల ఉత్పత్తి జరిగి 55 శాతం నమోదు చేశామన్నారు. అదే విధంగా 2022=23 ఆర్థిక సంవత్సరంలో భూపాలపల్లి ఏరియా గనులలో 34.57 లక్షలు ఉత్పత్తి చేయాలని లక్ష్యం కాగా 18.73 లక్షల టన్నులు చేసి 54 శాతం నమోదు చేశామని, ఇందులో కేటికే 1లో 77, కేటికే 5లో 54, కేటికే 6లో 62, కేటికే 8లో 78, గుత్తేదారు 11, కేటికే ఓసీపీ 2లో 79, కేటికే ఓసీపీ 03లో 54 శాతం ఉత్పత్తి జరిగిందన్నారు. సింగరేణి సంస్థ పరిధిలో ఎప్రిల్ నుండి డిసెంబర్ వరకు 52.99 మిలియన్ టన్నులు లక్ష్యం కాగా 47.22 మిలియన్ టన్నులు ఉత్పత్తి చేసి 89 శాతం నమోదు చేయటం జరిగిందని జీఎం శ్రీనివాసరావు వివరించారు. ఈ సమావేశంలో పర్సనల్ మేనేజర్ అజ్మీర తుకారాం, ఏజిఎంలు రామలింగం, జోతి, ఫైనాన్స్ మేనేజర్ సురేఖ, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్యాంప్రసాద్, కమ్యూనికేషన్ సెల్ ఇంచార్జ్

# జీఎం కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

**భూపాలపల్లి, జనవరి 02, ప్రభాతవార్త**

భూపాలపల్లి సింగరేణి ఆద్వర్యంలో సోమవారం జీఎం కార్యాలయం ఆవరణలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, అధికారుల సమక్షంలో జీఎం బళ్లారి శ్రీనివాసరావు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు రామలింగం, జోతి, కవీంద్ర, తుకారాం, రాజగోపాల్, సురేఖ, రజనికుమారి, శ్యాంప్రసాద్, క్రాంతికుమార్ పాల్గోన్నారు.



# పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య

- కలెక్టరేట్‌లో కలకలం
- రైతును చికిత్స నిమిత్తం తరలింపు
- ఆత్మహత్యకు పాల్పడిన బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు

**భూపాలపల్లి, జనవరి 02, ప్రభాతవార్త**

నష్టపరిహారం చెల్లింపులో జాప్యంను నిరసిస్తూ ఘణపురం మండల పరశురాంపల్లి గ్రామానికి చెందిన జిట్టబోయిన సాంబయ్య సోమవారం జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నంకు పాల్పడ్డాడు. ప్రజావాణీ కార్యక్రమంలో వినతులను స్వీకరిస్తున్న కలెక్టర్ భవేశ్‌మిశ్రాకు వినతి పత్రంను అందజేసేందుకు వచ్చిన సాంబయ్య తనతో తీసుకువచ్చిన పురుగుల మందు తాగి ఆత్మహత్య పాల్పడ్డాడు. దీంతో ఒక్క సారిగా కలెక్టర్ కార్యాలయం కలకలం నెలకొంది. పురుగుల మందు తాగిన జిట్టబోయిన సాంబయ్యను వైద్య చికిత్స నిమిత్తం వరంగల్ ఆసుపత్రికి తరలించారు. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గణపురం మండలం పరశురాంపల్లి గ్రామానికి చెందిన రైతు జిట్టబోయిన సాంబయ్యకు చెందిన ఒక ఎకరం 20 గుంటల భూమి 2019లో ఓపెన్‌కాస్టు 3లో భూమిని కోల్పోయాడు. ఇందులో ఒక ఎకరం భూమికి మాత్రమే సింగరేణి సంస్థ నష్టపరిహారం చెల్లించగా మిగిలిన 20 గుంటల భూమిలో గల టేకుచెట్లు, భూమికి నష్టపరిహారం చెల్లించాలని పలువార్లు రెవిన్యూ, సింగరేణి కార్యాలయాల చెట్టూ తిరిగి తిరిగి విసిగి పోయిన జిట్టబోయిన సాంబయ్య సోమవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేయాలని వచ్చాడు. అంతటితో ఆగకుండా ప్రభుత్వం పట్ల విసిగిపోయిన సాంబయ్య తనతో తీసుకువచ్చిన పురుగుల మందు సేవించాడు. ఇదిలా



ఉండగా తనకు గల 20 గుంటల భూమిలో గల టేకుచెట్లతో సహా నష్టపరిహారం చెల్లించాలని గణపురం తహసిల్దార్, సింగరేణి అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోనందున ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. టేకుచెట్ల విషయంలో కొంత మంది సింగరేణి అధికారులు, ఉద్యోగులు తక్కువగా చూపటం వలన నష్టపరిహారం విషయంలో ఆర్థికంగా నష్టపోయిన సాంబయ్య పలుమార్లు అధికారులను కలసి తనకు జరిగిన నష్టంను వివరించినా ఫలితం లేకుండా పోయింది. చిట్టచివరకు ఆత్మహత్యయత్నంకు పాల్పడినట్లు సమాచారం. కాగా జిట్టబోయిన సాంబయ్య గణపురం మండల బీజేపీ పార్టీ అద్యక్షుడుగా కూడా కొనసాగుతున్నాడు. కాగా జిట్టబోయిన సాంబయ్య తనకు జరిగిన అన్యాయం విషయంలో ప్రజావాణిలో కలెక్టర్‌కు పిర్యాదు చేయలేదని, పురుగుల మందు తాగటంతో పరిస్థితి విషమించటంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని కలెక్టర్ కార్యాలయం నుండి వివరణ విడుదల చేశారు. ఈ విషయంలో సమగ్ర విచారణ చేపట్టి జిట్టబోయిన సాంబయ్యకు త్వరలో నష్టపరిహారం చెల్లించుటకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ భవేశ్‌మిశ్రా తెలిపారు.

**జయశంకర్ వార్త**

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# గనుల వద్ద శుభాకాంక్షలు తెలిపిన ఏఐటియుసి



**భూపాలపల్లి, జనవరి 02, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆద్వర్యంలో గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద కార్మికులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కేటికే 6వ గనిలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటి జనరల్ సెక్రటరి కే రాజ్‌కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చంద్రమౌళి, కృష్ణ, శ్రీను, సత్యనారాయణ, లక్ష్మారెడ్డి, గోవర్ధన్, రాజబాబు, కేటికే 5 గని వద్ద జరిగిన కార్యక్రమంలో నూతన కాలెండర్‌ను ఆవిష్కరించగా బ్రాంచీ సహాయ కార్యదర్శి ఆసీఫ్‌పాష, ఫిట్ కార్యదర్శి దోర్నాల తిరుపతి, కే నవీన్, రాయగట్టు, తిరుపతిరెడ్డి, రాంబాబు, ప్రేమ్‌కుమార్, సత్తయ్య, కేటికే 1వ గనిలో ఫిట్ సెక్రటరీ మాటేటీ శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

# సమ్మెకు పిలుపు ఇచ్చి చర్చలకు పోవాలి



**భూపాలపల్లి, జనవరి 02, ప్రభాతవార్త**

వేజ్‌బోర్డు అమలులో జాప్యం అవుతున్నందున జాతీయ కార్మిక సంఘాలు సమ్మెకు పిలుపు ఇవ్వాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య అన్నారు. పట్టణంలోని బాతాల రాజు భవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గట్టయ్య మాట్లాడుతూ 10వ వేతన ఒప్పందం కాలపరిమితి ముగిసి 18 మాసాలు గడచినప్పటికి ఇప్పటి వరకు 6 దఫాలుగా చర్యలు జరిగినా వేజ్ బోర్డు సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. సింగరేణి చరిత్రలో వేజ్‌బోర్డును జాప్యం చేయటం సరికాదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చర్యల వలన కార్మికుల హక్కులు హరించివేయటం జరుగుతుందని అన్నారు. జాతీయ సంఘాలు తమ విధానాలను మార్చుకొని సింగరేణిలో ప్రవేటీకరణ విధానంను రద్దు చేయాలని లేని పక్షంలో కార్మికుల ఆగ్రహంకు గురి కాకతప్పదని అన్నారు. జాతీయ కార్మిక సంఘాల సమావేశంలో వారికి చిత్తశుద్ది ఉంటే నిరూపించుకోవాలని కోరారు. బొగ్గు గని కార్మికులకు ఐటి రద్దు చేయాలని, సింగరేణి సంస్థకు రావల్సిన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు దాసరి శ్రీనివాస్, నామాల శ్రీనివాస్, జయశంకర్, కలకోటి లింగయ్య, రవి, శ్రీదర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గోన్నారు.

# ప్రమోషన్ కాఫీలను అందజేసిన మేనేజర్

**భూపాలపల్లి, జనవరి 02, ప్రభాతవార్త**



భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గనిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ఎస్ఎల్‌పి ప్రమోషన్ కాపీలను గని మేనేజర్ సిహెచ్ వెంకట్రావ్ అందజేశారు. గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో అండర్‌గ్రౌండ్‌లో 8 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉద్యోగులకు ఎస్ఎల్‌పి ప్రమోషన్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆఫీసర్ సాధన్, అండర్ మేనేజర్ యాసిన్, గుర్తింపు, ప్రాతినిద్య సంఘాల ఫిట్ సెక్రటరీలు కొచ్చేర్ల రవికుమార్, మాటేటీ శ్రీనివాస్ పాల్గోన్నారు.

# సబ్‌జైలు సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన మల్లెల శ్రీనివాసరావు

<u>*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జనవరి 02, ప్రభాతవార్త:*</u>

ఇల్లందు సబ్ జైలు అధికారిగా విధులు నిర్వహించి పదోన్నతితో మహబూబాబాద్ సబ్ జైలుకు బదిలీ అయిన సబ్ జైలు సూరింటెండెంట్‌గా మల్లెల శ్రీనివాసరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం జైలు సూపరింటెండెంట్ నర్మెట చంద్రశేఖర్ పూలబుకేతో స్వాగతం పలికారు. లోగడ ఖమ్మం జిల్లాకు చెందిన మల్లెల శ్రీనివారసరావు 2009 నుండి 2022 వరకు నర్సా రావుపేట, రాజమండ్రి, భువనగిరి, వరంగల్ కేంద్ర కారాగారం, ఇల్లందు సబ్‌జైలులో పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జైల్లోని ఖైదీల భద్రతకు పెద్ద పీఠ వేస్తామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం జైల్లో మరిన్ని సదుపాయాలు ఏర్పాటు చేస్తామన్నారు. సిబ్బందితో కలిసి జైలు ఉన్నతికి పాటుపడాలని సమయపాలన, వృత్తిపట్ల అంకితభావంతో కలిసి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జైలు అధికారులు భిక్షపతి, రవీందర్, సిటిజన్ ఫోరం సభ్యులు శంతన్ రామరాజు, బొల్లు నారాయణ, ఇఫ్తికార్ అహ్మద్, సదా నిరంజన్, మురళి, కుమారస్వామి, రాజేంద్రప్రసాద్, వెంకన్న, రవి, శిరిప్రసాద్, పుప్పాల రాజు, ప్రభాకర్, లక్ష్మి, జైపాల్‌రెడ్డి, చాంద్ పాషా, దాసరి నరేష్, మాలోత్ వెంకన్న, చీర వెంకన్న, పొనుగోటి విజయ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# శవాలపై రాజకీయాలు చేయడం సిగ్గుచేటు

**- మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం**

**- బిజెపి రాష్ట్ర కమిటి కార్యవర్గ సభ్యులు వెడవల్లి రాజవర్ధన్ రెడ్డి**

<u>*కురవి, జనవరి 02, ప్రభాతవార్త:*</u>

గత మూడు రోజుల క్రితం చిన్నగూడూరు మండలం, మంగోరిగూడెం గ్రామానికి చెందిన కూలీలు మహబూబాబాద్ వైపు ఆటోలో వెళ్తున్న క్రమంలో కురవి ప్రాంతంలోనే గ్రానైట్ లారీపై ఉన్న బండరాయి పడి ముగ్గురి ప్రాణలను తీసిన సంఘటనపై కొంతమంది రాజకీయం చేయడం సిగ్గుచేటని బిజెపి రాష్ట్ర కమిటి కార్యవర్గ సభ్యులు వెడవల్లి రాజవర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం మంగోరిగూడెం గ్రామానికి వెళ్లి మృతి చెందిన కుటుంబాలతో పాటు గాయపడినవారి కుటుంబాలను పరామర్శించి జరిగిన సంఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారులు రాజకీయ ఒత్తిడులకు తలొగ్గకుండా పూర్తి స్థాయిలో విచారణ చేసి కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని డిమండు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వద్దిరాజు రామచందర్ రావు, కురవి మండలాధ్యక్షులు శ్రీరామోజు నాగరాజు, నగేష్, ముల్లంగి ప్రతాప్ రెడ్డి, ఫైండ్ల శ్రీనివాస్, కొణతం పెంటయ్య, గంధశిరి మధు, పాల్గొన్నారు.



# గ్రానైట్ రాళ్ల తరలింపులో నిబంధనలు పాటించాలి

**- డిఎస్పీ పంతాటి సదయ్య**

<u>*మహబూబాబాద్, జనవరి 02, ప్రభాతవార్త:*</u>

గ్రానైట్ రాళ్ల తరలింపులో నిబంధనలు పాటించాలని డిఎస్పీ పంతాటి సదయ్య అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పట్టణ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్సు హాలులో జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆదేశాల మేరకు గ్రానైట్ రాళ్ళ తరలింపులో భాగంగా జిల్లా పరిధిలో ఉన్న గ్రానైట్ ఇండస్ట్రీ యాజ మాన్యం, డ్రైవర్స్‌తో నియమ నిబంధనలు పాటించాలని డిఎస్పీ సదయ్యతో పాటు రవాణాశాఖాధికారి రమేష్ రాథోడ్‌తో కలిసి సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న ప్రమాదాల దృష్ట్యా గ్రానైట్ రాళ్ల తరలింపులో నిబంధనలు పాటిం చాలన్నారు. ఇటీవల కురవి మండలం శివారు సోమ్లా తండ వద్ద జరిగిన ఘోరరోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మరణించిన విషయం విదితమే. కాగా ఇటువంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా ఉండేందుకు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. సాధారణ క్వారీలలో లభించిన రా మెటీరియల్ నిర్ణీత కొలతల ప్రకారం కట్ చేసి ఓవర్ లోడ్ లిమిట్‌కు అనుగుణంగా మాత్రమే రవాణా చేయాలన్నారు. అదేవిధంగా తప్పనిసరిగా అనుభవం కలిగిన డ్రైవర్లను నియమించుకొని, ఆర్అండ్‌బి, మైనింగ్ యాజమానులకు నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టాస్క్‌ఫోర్సు సిఐ శ్రీనివాస్, పట్టణ సిఐ సతీష్, పాల్గొన్నారు.




# విభజన హామీలను అమలు చెయ్యాలి

**సిపిఐ జిల్లాకార్యదర్శి బి.విజయ్‌సారది**

<u>*బయ్యారం జనవరి2 ప్రభాతవార్త:*</u>

రాష్ట్ర విభజన సందర్భంలో బయ్యారంలో స్టీల్ ప్యాక్టరీ ఏర్పాటు విభజన చట్టంలో పెట్టారని కాని కేంద్ర ప్రభుత్వం విభన చట్టంను తుంగలో తోక్కిందని పార్టీలతోపాటు గిరిజనులు కూడా విభజన హామీనా అమలు చేసి ఈ ప్రాంతంలోని గిరిజన నిరుద్యోగులకు ఉపాది అవకాశాలు కల్పించాలని కోరినా పట్టించుకోవడంలేదని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ్‌సారది అరోపించాడు. సోమవారం మండలకేంద్రంలో గంగరబోయిన రాజు అద్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో అయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వంపై పెద్దఎత్తున అందోళనలు చేపట్టి విభజన హామీలను సాదించుకోవాలని కోరారు. దేశ సంపూర్ణ స్వాత్రంత్రంకోసం దేశ సమగ్రత సమైక్యత కోసం భూమి కోసం భుక్తికోసం కార్మిక కర్షక ప్రజల సంక్షేమంఅసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం 98 ఏండ్లుగా బారత కమ్యూనిస్టు పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు. .కేంద్రంలో మోడి ప్రభుత్వం గడిచిన 8ఏళ్లలో సరళీకరణ విదానాలను యూపిఏ ప్రభుత్వం కంటే మరింత దూకుడుగా అమలు చేస్తుందని అరోపించాడు.సంవత్స రానికి కోటి ఉద్యోగాల హామి నీటి మూటలుగానే మిగిలిందని అన్నారు.కార్మికులు పోరాడి సాదించుకున్న కార్మిక చట్టాలన్నింటిని పెట్టుబడి దారుల ప్రయోజనాలకు అనుగుణంగా సవరణలు చేస్తుందని పేర్కొన్నారు.ఒక ప్రణాళికా బద్దంగా తన హిందుత్వ ఎజెండాను కొనసాగిస్తుందని ప్రజలు అప్రమత్తంగా ఉండి బిజెపి విదానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శిసారిక శ్రీనివాస్, జిల్లానాయకులు పుసులూరి రంగయ్య,జంపాలవెంకన్న,మహిళా సమైక్య జిల్లాఅద్యక్షురాలు నాదెండ్ల పద్మ,కళింగరెడ్డి,రాజు, వీరన్న ,స్వామి ,నాగేశ్వరరావు,ధూపాటి జనార్దన్,ఇరుగు వెంకట్,మోహన్‌నాయక్ తదితరులుపాల్గోన్నారు.







# సర్పంచుల పోరాటానికి ప్రజాపంథా సంపూర్ణ మద్దతు

**- సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న**

<u>*మహబూబాబాద్ రూరల్, జనవరి 02, ప్రభాతవార్త:*</u>

రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచులు గత కొన్ని రోజుల నుండి సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న ఉద్యమాలకు సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా సంపూర్ణ మద్దతు తెలుపుతుందని సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ 1వ వార్డు ఈదులపూసపల్లిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకాంర గ్రామ పంచాయితీ వ్యవస్థను కేసీఆర్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు. కేంద్రం నుండి వస్తున్న నిధులు గ్రామ పంచాయితీలకు అందకుండా రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. సర్పంచులు గ్రామాలలో చేసిన పనులకు బిల్లులు రాక అప్పుల పాలై వడ్డీలు కట్టలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, అయినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయితీకి వచ్చే నిధులను దారి మళ్లించకుండా చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. ఈ సమావేశంలో నాయకులు పూనం ప్రభాకర్, కొత్తపల్లి రవి, బిల్లకంటి సూర్యం, ముంజంపల్లి వీరన్న, కె. భాస్కర్ రెడ్డి, ఫైండ్ల యాకయ్య, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ నూతన కోర్టు ప్రారంభం

**- పేదలకు న్యాయసేవాధికార సంస్థలు మరింత చేరువ**

**- ప్రారంభించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉజ్జల్ భూయాన్**

<u>*మహబూబాబాద్ రూరల్, జనవరి 02, ప్రభాతవార్త:*</u>

జిల్లా వ్యాప్తంగా కేసులకు ఎలాంటి రుసుములు చెల్లించలేని పేద ప్రజల కోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక న్యాయసేవా సంస్థ కోర్టులను ఏర్పాటుచేయగా అందులో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సోమవారం జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ నూతన కోర్టును హైద్రాబాద్ నుండి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉజ్జల్ భూయాన్ ఆన్‌లైన్ ద్వారా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్, సీనియర్ సివిల్ జడ్జ్ సురేష్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిలుకమారి వెంకటేశ్వర్లు, ప్రభుత్వ న్యాయవాది కొంపెల్లి వెంకటయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రొద్దుటూరి రవికుమార్, న్యాయవాదులు దాసరి నాగేశ్వరరావు, తోర్నాల నగేష్, సురేష్ రెడ్డి, పద్మాకర్ రెడ్డి, తుంపిళ్ల శ్రీనివాస్, సత్తిరెడ్డి, సత్యనారాయణ, బుర్రా శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## ఆశా, ఆరోగ్య కార్యకర్తలకు కంటివెలుగు శిక్షణా కార్యక్రమం

**- జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి హరీష్ రాజ్**

మహబూబాబాద్, జనవరి 02, (ప్రభాతవార్త): జిల్లాలో ఈ నెల 18 నుండి కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం కానున్న నేపధ్యంలో జిల్లా కేంద్రంలోని ఐఎంఏ హాలులో ఆశా, ఆరోగ్య కార్యకర్తలకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం జిల్లా వైద్యారోగ్య



శాఖాధికారి హరీష్ రాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ బాగా పనిచేసి జిల్లాను మందంజలో ఉంచడంలో ఆరోగ్య కార్యకర్తల పాత్ర కీలకమైనదని, ప్రతి ఒక్కరూ వారికి ఇచ్చిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉండి ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వారికిచ్చిన టార్గెట్ పూర్తి చేయాలని అదేవిధంగా కంటి వెలుగు కార్యక్రమం 5 మాసాలలో పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపవైద్యాధికారి అంబరీష, కంటివెలుగు ప్రోగ్రాం అధికారి కెవిరాజు, వైద్యులు రుక్మద్దీన్, సామిత్, కృష్ణార్జున రావు, మహేందర్ రెడ్డి, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

మరిపెడ, జనవరి 02, (ప్రభాతవార్త): మున్సిపాలిటీ కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలోని వైష్ణవాలయాలు సోమవారం భక్తులతో కిటకిటలాడాయి. ఏకాదశి



పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారికి ఉత్తర ద్వార దర్శనం కోసం ప్రత్యేక ఏర్పాట్లను ఆలయ కమిటీ నిర్వాహకులు చేశారు. వైకుంఠ ఏకాదశి భీష్మ ఏకాదశిగాను పరిగణిస్తున్నారు. అంపశయ్యపై ఉన్న భీష్ముడు వైకుంఠ ఏకాదశి ఉత్తర పుణ్యకాలంలో తనువు చాలించారని ప్రతీతి. మహిళలు ఉదయం మంగళ స్నానాలు ఆచరించి శ్రీహరి స్తోత్రం, విష్ణు సహస్రనామ పారాయణం చేసి ఉపవాసం ఉండి ద్వాదశ తిధినాడు ఉపవాసం విరమించి వేడుకలను నిర్వహించి మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు చేశారు.

## క్రైమ్ జిల్లా అడిషనల్ ఎస్పీగా జోగుల చెన్నయ్య

మహబూబాబాద్, జనవరి 02, (ప్రభాతవార్త): పోలీస్ శాఖలో 1989 బ్యాచ్‌కు చెందిన జోగుల చెన్నయ్య ఎస్సై, సిఐ, డిఎస్పీగా రాష్ట్రవ్యాప్తంగా వనపర్తి, నాగర్ కర్నూలు జిల్లాలో విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై మహబూబాబాద్ జిల్లా అడిషనల్ ఎస్పీ (క్రైమ్ ఆపరేషన్)గా జోగుల చెన్నయ్య విధుల్లోకి చేరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.



## చదువులో వెనుకబడ్డ విద్యార్థులపై దృష్టి సారించాలి

**- జిల్లా విద్యాధికారి పి. రాములు**

మహబూబాబాద్ రూరల్, జనవరి 02, (ప్రభాతవార్త): జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ పాఠశాలలో చదువు పట్ల శ్రద్ధ చూపని విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా విద్యాధికారి పి.



రాములు అన్నారు. సోమవారం మండలంలోని పర్వతగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు విద్యాబోధన, ఉపాధ్యాయుల సమయపాలన, తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠశాలలకు సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు చక్కటి విద్యాబోధన చేపట్టాలని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రణాళికా బద్ధంగా పనిచేయాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ సబ్జెక్టుల వారిగా విద్యను నేర్చుకోవాలని రాష్ట్రంలోని జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచాలని కోరారు. ఆయన వెంట విద్యాశాఖాధికారి మండుల శ్రీరాములు, ప్రధానోపాధ్యాయులు రాందాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి ఉత్సవాలను విజయవంతం చేయాలి

**- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్‌రావు**

మరిపెడ, జనవరి 02, (ప్రభాతవార్త): శ్రీ అభయాంజనేయ స్వామి ద్వితీయ వార్షికోత్సవ ఉత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, విగ్రహ ప్రతిష్ఠాపక వ్యవస్థాపకులు గుడిపుడి నవీన్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని బీచురాజుపల్లి గ్రామంలోని అభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో వారు మాటా్లడుతూ రెండు రోజులు హనుమాన్ ఆలయం వార్షికోత్సవాలను నిర్వహిస్తున్నందున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈ ఉత్సవాలను తిలకించ చేందుకు మహబూబాబాద్ ఎంపీ మాలోతు కవిత, డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు డిఎస్ రవిచంద్ర, జిల్లా అధికారులు, గ్రామాల, మండలాల, జిల్లాల ప్రజాప్రతినిధులు పాల్గొంటున్నారంటున్నారు.



## కాంగ్రెస్ కార్యకర్తల అరెస్ట్

ప్రభాతవార్త ప్రతినిధి మహబూబాబాద్: గ్రామపంచాయితీ సర్పంచ్ నిధుల నిలుపుదలపై రాష్ట్రరాజధానిలోని ఇందిరా పార్క్‌వద్ద చేపట్టె దర్నాకు మానుకోట నుండి కాంగ్రెస్ కార్యకర్తలు సోమవారం పోకుండా ముందస్తుగానే తెల్లవారు జామున అరెస్ట్‌చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. టౌన్ పోలీసులు అరెస్ట్‌చేసిన వారిలో చుక్కల ఉదయ్‌చందర్, యండి అరుణ్, గుగులోత్ వెంకన్నాయక్, బానోత్ ప్రసాద నాయక్, తిప్పర్తి శ్రీధర్, రియాజ్, లింగాలవీరభద్రం, పద్మం ప్రవీణ్, తేజావత్‌శంకర్, జిలుగుల బాస్కర్ పతదితరులు ఉన్నారు.



# తొర్రూరు వార్త

## పోలీసుల అదుపులోకి కాంగ్రెస్ నాయకులు

నెల్లికుదురు, జనవరి 2, (ప్రభాతవార్త): సర్పంచ్, ఎంపిటీసిలకు నిధుల విషయంలో ప్రభుత్వ తీరును నిరసిస్తూ సోమవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్ దగ్గర ఆందోళనలకు టిపిసిసి పిలుపునిచ్చింది. ఈ క్రమంలో మండల కేంద్రానికి చెందిన పలువురు



కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓబిసి సెల్ మండల అధ్యక్షులు వరిపెల్లి పూర్ణచందర్, మండల అధికార ప్రతినిధి కమ్మరికుంట్ల మౌనేందర్, నెల్లికుదురు పట్టణశాఖ పార్టీ అధ్యక్షులు కొంపెల్లి శ్రీశైలం యాదవ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అజ్గర్‌అలీ, నాయకులు ఆకుల నర్సయ్య, ఆకుల యాకయ్యలతోపాటు పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....కేంద్రప్రభుత్వం కేటాయించిన గ్రామాభివృద్ధి నిధులను రాష్ట్రప్రభుత్వం దారిమళ్ళించడం వలన అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. చిన్నగ్రామ పంచాయతీలతో అభివృద్ధి జరుగుతుందని చెప్పి, చిన్న గ్రామ పంచాయతీలను చేసి సర్పంచ్‌లకు పనిభారం పెంచారన్నారు. డంపింగ్‌యార్డు, క్రీడా మైదానం, స్మశానవాటిక, రైతు వేదికలు నిర్మిస్తే వాటికి బిల్లులు రాక సర్పంచ్‌లు బలన్మరణలకు పాల్పడిన సంఘటనలు నెలకొన్నాయన్నారు. టిపిసిసి పిలుపులో బాగంగా తాము హైద్రాబాద్‌కు వెళ్ళకుండా అదుపులోకి తీసుకోవడం ప్రభుత్వానికి తగదన్నారు.

## ఆలయాల్లో వైకుంఠ శోభ

నర్సింహులపేట, జనవరి 2, (ప్రభాతవార్త): మండల కేంద్రానికి చెందిన శ్రీలక్ష్మి నర్సింహస్వామి, శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్తర ద్వార దర్శనం వద్ద ఉత్సహామూర్తులను ఏర్పాటు చేశారు. స్వామివారిని ఉత్తర ద్వార వద్ద భక్తులు



దర్శనం చేసుకున్నారు. శ్రీ యోగానంద లక్ష్మి నర్సింహస్వామి ఆలయంలో నిర్వాకులు నాయిని గౌతమ్‌రెడ్డి ఆధ్వర్యంలో పూజలను నిర్వహించారు. అనంతరం స్వామివారిని పల్లెకి సేవలో పూలతో ఆలంకరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు కుమార చార్యులు శివ క్రిష్ణ, వంశీ క్రిష్ణ, శ్రీ యోగానంద లక్ష్మి నర్సింహస్వామి సేవాసమితి సభ్యులు బండి రమేష్, శేషు కుమార్, శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ జూనియర్ అసిస్టెంట్ మార్క శేఖర్, గౌని యాదగిరి, ఎల్లవుల మల్లయ్య భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి కుటీరంకు భూమిపూజ

పాలకుర్తి, జనవరి2 (ప్రభాతవార్త): మండలంలోని మల్లంపల్లి గ్రామంలో హరిహర పుత్రుడు శ్రీధర్మశాస్త్ర మణికంఠ నాథుడి అయ్యప్పస్వామి కుటీరంకు సోమవారం ఎంపీపీ నల్లనాగిరెడ్డి భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఈ కుటీరంకు రూ.5లక్షలు ప్రకటించారని తెలిపారు. త్వరగా నిర్మాణం పూర్తి చేయాలని అన్నారు. ఈ పూజా కార్యక్రమంలో గ్రామసర్పంచ్ గిరగాని హేమలత, కుమారస్వామి బీఆర్ఎస్‌మండలపార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్, సొసైటీ చైర్మన్ అశోక్‌రెడ్డి, సద్దురు ఎస్.చంద్రమౌళి, రాజయోగి గురుస్వాములు నరసింహారావు, కృపాకర్, శ్రీనివాస్, బీఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షుడు పోశాల వెంకన్న, ఉపసర్పంచ్ యాకయ్య, బీక్యానాయక్, సోమనారాయణ, అయ్యప్పస్వామి భక్తులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో భక్తుల పూజలు

**గూడూరు, జనవరి 2, (ప్రభాతవార్త)**

వైకుంఠ ఏకాదశి (ముక్కోటి) పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం గూడూరులోని ఆలయాల్లో భక్తుల రద్దీ చోటు చేసుకుంది. నూతన సంవత్సరం ప్రారంభమైన రెండవరోజే ముక్కోటి ఏకాదశి పండుగ కూడా రావడంతో పట్టణవాసులు స్థానిక విష్ణు, శివ ఆలయాల్లో దేవతలను దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఒకవైపు పవిత్ర ధనుర్మాస వ్రతాల నేపథ్యంలో స్థానిక శ్రీ లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో గత పదిహేడు రోజులుగా ప్రతినిత్యం వేకువజామునే పూజలు చేస్తున్నారు. ఆలయంలో తిరుప్పావయ్ పఠనంతో గోదాదేవికి పూజలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాలకు కూడా భక్తులు నిత్యం ఆలయానికి తరలివెళుతున్నారు. కాగా సోమవారం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో భక్తులు స్వామి వారిని ఉత్తర ద్వార దర్శనం ద్వారా దర్శించుకున్నారు. సనాతన శివాలయంలో కూడా ఏకశిలపై కొలువుతీరి ఉన్న శివపార్వతులను ఉత్తర ద్వారం నుండి భక్తులు దర్శించుకున్నారు. శివలింగానికి అభిషేకాలు చేసారు. అదే విధంగా స్థానిక సాయిబాబా మందిరంలో కూడా వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేసారు. లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో అర్చకులు వేణుగో.






## చేపల చెరువులపై హక్కు ముదిరాజులదే

**గూడూరు, జనవరి 2, (ప్రభాతవార్త)**

తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం చేపల చెరువుల్లో చేపలు పట్టుకునే హక్కు స్థానిక ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సహకార సొసైటీకే ఉందని ఆ సొసైటీ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు పాండవుల మల్లయ్య తెలిపారు. దీనికి వ్యతిరేకంగా స్థానిక గిరిజనులు చెరువుల్లో అక్రమంగా చేపలు పడుతున్నారని ఆయన ఆరోపించారు. ఈమేరకు సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో, తహసీల్ కార్యాలయంలో వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన అధికారులు ఈ వ్యవహారంపై చర్యలు తీసుకుంటామని తెలిపారన్నారు. వినతిపత్రాలు సమర్పించిన వారిలో కుల పెద్దలు బల్సుకూరి లక్ష్మీనారాయణ, గొడుగు భిక్షపతి, పెసరి శివ, బాషబోయిన రవి, బందారి కుమార్, చంటి స్వామి, ఇండ్ల రజిత, బల్సుకూరి సంపత్ తదితరులు ఉన్నారు.



## టిపిటిఎఫ్ క్యాలండర్ ఆవిష్కరణ

**కేసముద్రం, జనవరి 2, (ప్రభాతవార్త)**

టిపిటిఎఫ్ కేసముద్రం మండలశాఖ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలను ఆ సంఘ నాయకులు సోమవారం




ఆవిష్కరించారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై టిపిటిఎఫ్ నిరంతర పోరాటాలు చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు సిహెచ్ వెంకట్రామనర్సయ్య, ఎన్.నర్సింహరాజు, వి.నర్సయ్య, మోహనకృష్ణ, ప్రణయ్‌కుమార్, మునీర్‌అహ్మద్, రాధిక, నర్సింహస్వామి, రఘుప్రసాద్, స్వర్ణలత, కరుణ, శ్రీను పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు

**గూడూరు/కేసముద్రం, జనవరి 2, (ప్రభాతవార్త)**

పంచాయతీలకు విడుదలైన కేంద్ర నిధులను దారి మళ్లించిన రాష్ట్ర ప్రభుత్వంపై గళమెత్తేందుకు టిపిసిసి ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద చేపట్టిన ధర్నా కార్యక్రమానికి తరలివెళ్లకుండా గూడూరు మండలానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి స్టేషన్‌కు తరలించారు. ఆ తర్వాత స్వంత పూచీకత్తుపై విడుదల చేసారు. అరెస్టయిన వారిలో బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నూనావత్ రమేష్‌నాయక్, కత్తి స్వామి, బుడిగె సతీష్, బీరం శ్రీపాల్‌రెడ్డి, రాసమల్ల యాకయ్య, మండల మల్లేష్, సయ్యద్, రాసమల్ల రాములు, కృష్ణ ఉన్నారు.

**కేసముద్రంలో....**

హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద టిపిసిసి ఆధ్వర్యంలో సోమవారం చేపట్టిన ధర్నా కార్యక్రమానికి కేసముద్రం మండలం నుండి తరలివెళ్లేందుకు సిద్ధమైన కాంగ్రెస్‌పార్టీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, దస్రునాయక్‌లు మాట్లాడుతూ అక్రమ అరెస్టులను ఖండించాలన్నారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని కూడా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించడం దుర్మార్గపు చర్య అని ఖండించారు. అరెస్టయిన వారిలో వీరిద్దరితో పాటు పిఏసిఎస్ వైస్‌చైర్మన్ అల్లం నాగేశ్వర్‌రావు, బండారు దయాకర్, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు గుజ్జునూరి బాబురావు, నోముల నాగేశ్వరరావు, అడప శ్రీనివాస్, యాకయ్య ఉన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు రాజేందర్ ఎంపిక

**కేసముద్రం, జనవరి 2, (ప్రభాతవార్త)**

జాతీయస్థాయి టెన్నిస్ వాలీబాల్ పోటీలకు ఇనుగుర్తి మండలంలోని మీట్యా తండాకు చెందిన బానోతు రాజేందర్ ఎంపికైనట్లు కోచ్ కొమ్ము రాజేందర్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ సరిత విద్యానికేతన్ పాఠశాలలో రాష్ట్ర టెన్నిస్ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 1న నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో మహబూబాబాద్ జిల్లా జట్టు తరఫున పాల్గొన్న రాజేందర్ అత్యంత ప్రతిభ కనబరచి జాతీయస్థాకి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన రాజేందర్‌ను పలువురు అభినందించారు.



## ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

**జఫర్‌గడ్, జనవరి2 (ప్రభాతవార్త) :**

13వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని మండలంలోని తమ్మడపల్లి జి గ్రామంలో క్యాండిల్స్‌తో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా జనగామ జిల్లా కార్యదర్శి ఎండి.షబానా మాట్లాడుతూ అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం 13వ జాతీయ మహాసభలు జనవరి 6,7,8,9తేదీలలో కేరళ రాష్ట్రం త్రివేండ్రంలో జరుగు మహాసభలు జయప్రదం చేయాలని ఈ ర్యాలీ నిర్వహించామన్నారు. సభలలో మహిళా సమస్యలను మహిళలపై జరుగు హింస, సామూహిక అత్యాచారాలు, హత్యలు, ఉపాధి అవకాశాలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలుపెంచడంతో నిత్యావసర సరుకుల ధరలు పెరగడంతో పనిదొరకక ఇబ్బందులు పడుతున్నారని, సభలలో మహిళా సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకుంటారన్నారు. కార్యక్రమంలో ఉప్పునూతల ఎల్లమ్మ, గుండె మైనరోజా, చీనూరు రాజమ్మ, రాపర్తి రజిత, లక్ష్మీ, పద్మ, సంధ్య, రేణుక పాల్గొన్నారు.




## సింగారపు సురేష్ వర్ధంతి సందర్భంగా అన్నదానం

**జనగామటౌన్, జనవరి2 (ప్రభాతవార్త) :**

రఘునాథపల్లి మండలంలోని శివాజీనగర్ గ్రామానికిచెందిన సింగారపు సురేష్ వర్ధంతి సందర్భంగా జనగామ జిల్లాకేంద్రంలోని రైల్వేస్టేషన్ ప్రాంతంలో మహా అన్నదానం చేపట్టారు. సోమవారం సురేష్ స్నేహితులు ముసిపట్ల విజయ్‌కుమార్, కొలిపాక సుమన్, ఆంజనేయులు, సుభాష్, రియాజ్ ఆధ్వర్యంలో మేముసైతం ఫౌండేషన్ సహకారంతో జనగామ రైల్వేస్టేషన్ సమీపంలో మహా అన్నదాన శిబిరం ఏర్పాటు చేయగా దాదాపు వందమందికి అన్నదానం చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మేముసైతం ఫౌండేషన్ సభ్యులు తుంగకౌశిక్, బొట్ల ప్రవీణ్‌కుమార్, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**పాలకుర్తి, జనవరి2 (ప్రభాతవార్త) :**

నిరుద్యోగ యువతులు మహిళలు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నల్లనాగిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని చెన్నూరు, గూడూరు గ్రామాలలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతులకు శిక్షణ ఇచ్చి తద్వారా వారికి ఆదాయాన్ని కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు పున్నూరి పార్వతి రాజేశ్వరరావు, కొంరయ్య, వి.యాకాంతరావు, ఎంపీటీసీలు పున్నూరి కళింగరావు, రాజేశ్వరి, జడ్పీ కోఆప్షన్ సభ్యులు మదార్, ఏపిడి ఎండి.నూరుద్దీన్, ఏపీఎం రమణాచారి, మహిళలు పాల్గొన్నారు.



# ప్రజావాణిలో విజ్ఞప్తులను త్వరగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ కె. శశాంక**

**మహబూబాబాద్, జనవరి 02, ప్రభాతవార్త:** ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన విజ్ఞప్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశాలు జారీ చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణిలో భాగంగా ప్రజల నుండి వివిధ శాఖలకు సంబంధించిన 82 విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా నెల్లికుదురు మండలం, నెల్లి కుదురు గ్రామానికి చెందిన గొట్టిముక్కల రాంరెడ్డి తన ఇళ్ల వెంట మురుగునీరు ప్రవహిస్తూ దుర్గంధ పూరితమైన వాసనలతో కూడి అనారోగ్య సమస్యలు వస్తున్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా డోర్నకల్ మండలం కన్నెగుండ్ల గ్రామా నికి



చెందిన వీరయ్య అనే రైతు సర్వే నెం.136/11లో ఉన్న తన భూమిని రెవెన్యూ రికార్డులలో నమోదు చేసి పాస్‌పుస్తకము ఇప్పించగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్, ఎం. డేవిడ్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ అవార్డు గ్రహీత ఈదునూరికి ఎమ్మెల్యే సన్మానం



**నెక్కొండ, జనవరి 2, ప్రభాతవార్త**

జాతీయ అవార్డు గ్రహిత ఈదునూరి రమేష్ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సోమవారం సన్మానం చేశారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన ప్రముఖ సమాజ సేవకుడు ఈదునూరి రమేష్ ఈ మధ్య కాలంలో దేశ రాజదాని డిల్లీ తక్షశీలలో జాతీయ ఉత్తమ సమాజ సేవకుడు అవార్డు పొందిన సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సత్కర కార్యక్రమానికి ముఖ్య అతిథజగా నర్సంపేట శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి విచ్చేసి రమేష్‌ని ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రమేష్ తన విద్యార్థి దశ నుండి ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ నేటి సమాజంలోని యువకులకు ఆదర్శంగా నిలుస్తున్నాడని మలిదశ తెలంగాణ ఉద్యమంలోనా నాయకత్వంలో చురుగ్గా పని చేస్తూ, భవిష్యత్ తరాలకు కోసం మరెన్నో విలువైన సేవలు అందించాలని కోరుకుంటూ సహాయ సహకారాలు కలకాలం ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగిశెట్టి ప్రసాద్, మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, ఎన్‌జీవో ప్రతినిధులు కోట డేవిడ్, ఎర్ర శ్రీకాంత్, కల్లెపు శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## సీపీ రంగనాథ్‌కు నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సెవెల్లిసంపత్




**జనగామ టౌన్,జనవరి2 ప్రభాతవార్త :** వరంగల్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సీపీ ఏవీ.రంగనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసినట్లు కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సెవెల్లి సంపత్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీగా బాధ్యతలు చేపట్టిన శుభసందర్భంగా, అలాగే నూతన సంవత్సరం సందర్భంగా సీపీ రంగనాథ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియచేసినట్లు తెలిపారు.

**-జిల్లా కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన సెవెల్లి..:**

జనగామ జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నూతనసంవత్సరం సందర్భంగా రఘునాథపల్లి బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు రమేష్‌యాదవ్‌తోకలిసి కలెక్టర్ సిహెచ్.శివలింగయ్యను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశామని కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సెవెల్లి సంపత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు లింగాలఘణపురం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బస్వగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మండలప్రజలకు నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**లింగాలఘణపురం, జనవరి2 ప్రభాతవార్త :** లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామ బైపాస్ వద్ద నూతన సంవత్సరం సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు, జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి ఏర్పాటుచేయగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య హాజరై కేక్ కట్‌చేసి నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి, నియోజకవర్గ వర్క్స్ కమిటీ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు దూసరి గణపతి, దిశ కమిటీ సభ్యులు భాగ్యలక్ష్మి, మండలపార్టీ అధ్యక్షులు బస్వగాని శ్రీనివాస్, సర్పంచ్‌లు కత్తుల శ్రీపాల్, పరకాల రాజు, ఎంపీటీసీ గోలిరాజు, మాజీ మార్కెట్ వైస్‌చైర్మన్ నామాల బుచ్చయ్య,నెల్లుట్ల గ్రామశాఖ అధ్యక్షులు మోటె వీరస్వామి, సీనియర్‌నాయకులు బోయిని రాజు, కాటం కుమారస్వామి, పాక్స్ వైస్ చైర్మన్ గంగిడి రవీందర్‌రెడ్డి, పాక్స్ డైరెక్టర్ గుర్రం బాలరాజు, నర్సింగరామకృష్ణ, జెగ్గం ఆనంద్, గండి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ఉప్పల మధు, కన్నబోయిన రామచందరన, కుంటి నర్సయ్య, యువజన నాయకులు వట్టిపల్లి సంపత్, ఋషిగంపల ఆంజనేయులు, దండిగ మహేష్, యూత్ మండలపార్టీ అధ్యక్షుడు గట్టగళ్ల శ్రీహరి, రఘునాథపల్లి యూత్ అధ్యక్షుడు దుబ్బాక హరీష్, ఎడ్ల దుర్గాప్రసాద్, మాస్టర్‌రాజు, నారగోని శ్రీనివాస్, అంబాల సంపత్, రాజు పాల్గొన్నారు.

## ప్రజాదివస్‌లో వినతుల స్వీకరణ



**భూపాలపల్లి, జనవరి 02, ప్రభాతవార్త**

ప్రజల పిర్యాదులను సత్వరమే విచారణ చేపట్టి న్యాయం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజాదివస్ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన పిర్యాదులను స్వీకరించిన ఎస్పీ సంబందిత అధికారులకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. శాంతిభద్రతలకు సంబందించిన సమస్యల పరిష్కారంకు పోలీస్ శాఖ కృషి చేస్తుందని ఈ సందర్భంగా వెల్లడించారు.

## ప్రజావాణీలో వచ్చిన వినతులను పరిష్కరించాలి



**భూపాలపల్లి, జనవరి 02, ప్రభాతవార్త**

జిల్లాలోని ప్రజల సమస్యల పరిష్కారం కొరకు ప్రజావాణి కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు, వాటిని సత్వరమే పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ధరఖాస్తులను స్వీకరించారు. ప్రజల నుండి వచ్చిన సమస్యలను సంబందిత అధికారులు పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల నుండి వచ్చిన ధరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో వెంటనే పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు.

## టిఎన్‌జిఓస్ క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్



**ములుగు, జనవరి 2, ప్రభాతవార్త :** ఉద్యోగులందరు నూతన సంవత్సరంలో నూతనోత్సాహంతో పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాను అభివృద్ధి దిశగా పయనిం పచేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో టిఎన్‌జిఓస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఠాకూర్ జ్ఞానేశ్వర్ సింగ్, జిల్లా ప్రధానకార్యదర్శి పోలు రాజుల ఆధ్వర్యంలో సోమవారం 2023 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హాజరైన సంఘ సభ్యులు జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం ఉద్యోగులు సమిష్టిగా కష్టపడి ప్రభుత్వ పథకాలను, సంక్షేమాలను ప్రజల్లోకి తీసుకుపోయారని, ఈ సంవత్సరం కూడా అభివృద్ధి చేయాలని సూచించారు. కాగా ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌ను శాలువా కపి ్ప, పూల గుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జిఓస్ అసోసియేట్ అధ్యక్షులు రాజేశ్వర్, కోశాధికారి లాల్ నాయక్, ఉపాధ్యక్షులు మహేందర్, కుమారస్వామి, అనంతరచరి, చైతన్య, సహకార్యదర్శులు గౌస్, శ్రీధర్, వినోద, ఈశ్వర్, శంకర్, విద్యాసాగర్, మహేందర్, పబ్లిసిటి సెక్రటరీ భాస్కర్, సుధాకర్, శమ పర్వీన్, మహిళల విభాగం చైతన్య, మేఘన, సరిత, వర్ష, జసింత, ప్రనూష, శ్రీవాణి, స్రవంతి, ఇందిర, మానస, భవిత, జిల్లా గోవిందరావుపేట యూనిట్ అధ్యక్షులు పాషా, వాజేడు యూనిట్ అధ్యక్షులు ప్రణవ్ రాజ్, టిఎన్‌జిఓస్ జిల్లా బాధ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.